TEL:T/TG/2024/0814

# మన వెలుగు

ప్రతి వార్త ప్రజల వైపు   తెలుగు దినపత్రిక

MANA VELUGU TELUGU DAILY

విలేఖరులు కావలెను...

మన వెలుగు తెలుగు దినపత్రికకు
ఆంధ్రప్రదేశ్, తెలంగాణ లోని అన్ని జిల్లాల వారిగా స్టాఫ్ రిపోర్టర్లు
మరియు నియోజకవర్గ,మండలవారిగా విలేఖరులు కావలెను,
తెలుగు భాష మీద కనీస అవగాహన కలిగివుండి, వార్తలు
రాయగలిగిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును..
మరిన్ని వివరాలకు సంప్రదించండి...

నెట్ వర్క్ ఇంచార్జి సెల్ : 9533397954

పబ్లిషర్ : హైదరాబాద్   సంపుటి :01   సంచిక : 165   శుక్రవారం 07-02-2025   పేజీలు :06   వేల : 05/-

## స్థానిక ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలతో సీఎం రేవంత్ భేటీ

### ◆కుల గణన, ఎస్సీ వర్గీకరణ, బడ్జెట్‌పై ప్రధానంగా చర్చ





**హైదరాబాద్ (మన వెలుగు) ఫిబ్రవరి 06 :** స్థానిక సంస్థల ఎన్నికలపై చర్చించేందుకు వీలుగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో భేటీ అయ్యారు. గురువారం హైదరాబాద్‌లో ని మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి కేంద్రం (ఎమ్‌సీఆర్ హెచ్.ఆర్.డీ)లో నిర్వహించిన ఈ సమావేశానికి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌ఛార్జ్ దీపాదాస్ మున్షీ, పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ తదితరులు హాజరయ్యారు. ఈ భేటీలో స్థానిక సంస్థల ఎన్నికలు, ఎస్సీ వర్గీకరణ, కులగణన సర్వే, బడ్జెట్ అంశాలపై ప్రధానంగా చర్చించారు. అనంతరం సీఎం రేవంత్, దీపాదాస్ మున్షీ, మహేశ్‌కుమార్ గౌడ్ జిల్లాల వారీగా పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో సమావేశమయ్యారు. ఎస్సీ వర్గీకరణ అమలుకు సర్కారు శ్రీకారం చుట్టిన సంగతి విదితమే. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం సీట్లు ఇస్తామంటూ సీఎం రేవంత్ అసెంబ్లీలో ప్రకటించారు. కాగా తాము కోరిన పనులు కావటం లేదంటూ పార్టీకి చెందిన కొందరు ఎమ్మెల్యేలు ఇటీవల ప్రత్యేకంగా సమావేశమైనట్టు తెలిసింది. ఈ నేపథ్యంలోనే సీఎం... ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో ప్రత్యేకంగా భేటీ అయ్యారని కాంగ్రెస్ వర్గాలు తెలిపాయి.

## 71 వ డివిజనల్ రైల్వే వినియోగదారుల సంప్రదింపుల కమిటీ సమావేశం



**హైదరాబాద్ (మన వెలుగు) ఫిబ్రవరి 06 :** డివిజన్ ఆధ్వర్యంలో 71వ డివిజనల్ రైల్వే వినియోగదారుల సంప్రదింపుల కమిటీ (డి.ఆర్.యూ.సి.సి) సమావేశం గురువారం సికింద్రాబాద్‌లో (హైదరాబాద్ భవన్‌లో) డివిజనల్ రైల్వే మేనేజర్ కాన్ఫరెన్స్ హాల్‌లో జరిగింది. ఈ సమావేశానికి హైదరాబాద్ డివిజన్ డివిజనల్ రైల్వే మేనేజర్ లోకేష్ విష్ణోయ్ అధ్యక్షత వహించారు. హైదరాబాద్ డివిజన్ అదనపు డివిజనల్ రైల్వే మేనేజర్ ఎం.ఏ.రెహమాన్, ఇతర బ్రాంచ్ అధికారులు కూడా సమావేశంలో పాల్గొన్నారు. డి.ఆర్.యు.సి.సి కమిటీలో మొత్తంగా నామినేట్ చేయబడిన 17మంది సభ్యులకుగాను 12 మంది సభ్యులు సమావేశానికి హాజరయ్యారు. లోకేష్ విష్ణోయ్ ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో జనవరి - 2025 వరకు వరకు హైదరాబాద్ డివిజన్ సాధించిన విజయాలను, అమృత్ భారత్ స్టేషన్ పథకం (ఏ.బి.ఎస్.ఎస్.) కింద ఎంపిక చేయబడిన స్టేషన్లలో పురోగతిలో ఉన్న పనులతో సహా హైదరాబాద్ డివిజన్‌లో చేపట్టిన వివిధ అభివృద్ధి కార్యకలాపాలను కూడా సభ్యులకు వివరించారు. దీనితో పాటు, ఇప్పటికే పూర్తయిన ప్రయాణీకుల సౌకర్యాల పనులపై మరియు కొనసాగుతున్న పనుల గురించి ఛైర్మన్ సభ్యులకు తెలియజేశారు. డివిజన్ చేపట్టిన వివిధ అభివృద్ధి కార్యకలాపాలపై సభ్యులు సంతృప్తి వ్యక్తం చేశారు మరియు అమృత్ భారత్ స్టేషన్ పథకం (ఏ.బి.ఎస్.ఎస్.) కింద ఎంపిక చేయబడిన స్టేషన్లలో వివిధ పనులను పూర్తి చేయడానికి చేసిన కృషిని మరియు పురోగతిలో ఉన్న పనులను త్వరితగతిన పూర్తిచేయడానికి చేస్తున్న ప్రయత్నాలను ప్రశంసించారు. నూతన రైళ్లను ప్రవేశపెట్టడం, వివిధ రైళ్లకు అదనపు స్టాప్ ల ఏర్పాటు, ప్రత్యేక రైళ్లు నడపడం, ప్యాసింజర్ రైళ్ల పునరుద్ధరణ, వివిధ స్టేషన్లలో ప్రయాణికుల సౌకర్యాలకు సంబందించి లిఫ్టులు, ఎస్కలేటర్లు ఏర్పాటు మొదలైన వాటి గురించి వారు అనేక విజ్ఞప్తులను సమర్పించారు. సభ్యుల సూచనలు/అభ్యర్థనలను పరిశీలించి తదనుగుణంగా అమలులోనున్న మార్గదర్శకాలు/నిబంధనలకు అనుగుణంగా వాటి పరిష్కారానికి తగు చర్యలు తీసుకుంటామని ఛైర్మన్ హామీ ఇచ్చారు. అసిస్టెంట్ కమర్షియల్ మేనేజర్ ధన్యవాదాలతో సమావేశం ముగిసింది.

## ఏకకాలంలో రైతు భరోసా నిధులను విడుదల చేయాలి

### ◆సర్పంచులకు పెండింగ్ బిల్లులు తక్షణమే విడుదల చేయాలి
### ◆లేదంటే రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఉద్యమిస్తాం
### ◆బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత



**హైదరాబాద్ (మన వెలుగు) ఫిబ్రవరి 06 :** రైతు భరోసా నిధుల విడుదలపై రాష్ట్ర ప్రభుత్వం తాత్సారం చేయడం పట్ల బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే ఏకకాలంలో రైతు భరోసా నిధులు అన్నిటిని విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అలాగే సర్పంచులకు పెండింగ్ బిల్లులను కూడా విడుదల చేయాలని డిమాండ్ చేశారు. గురువారం రోజున పలువురు తాజా మాజీ సర్పంచులు ఎమ్మెల్సీ కవితను తన నివాసంలో కలిశారు. ఈ సందర్భంగా గ్రామాల్లో రైతాంగం పడుతున్న కష్టాలపై, పెండింగ్ బిల్లులు విడుదల కాక పడుతున్న ఇబ్బందుల గురించి కవిత దృష్టికి తీసుకొచ్చారు. ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతూ... రైతు భరోసా విషయంలో ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేనట్లు కనిపిస్తుందని ధ్వజమెత్తారు. కెసిఆర్ హయాంలో రైతుబంధు నిధులు టంగుటంగు మని రైతుల ఖాతాలో పడేవని, కానీ రేవంత్ రెడ్డి సర్కార్ మాత్రం దశలవారీగా నామమాత్రపు నిధులను మాత్రమే విడుదల చేస్తూ రైతులను ఇబ్బందులపాలు చేస్తుందని విమర్శించారు. రైతులు పంట వేసి చాలా కాలం అవుతున్నప్పటికీ ఇంకా పూర్తిస్థాయి నిధులు విడుదల చేయకపోవడం ఏంటని ప్రశ్నించారు. ఇది రైతులకు ద్రోహం చేయడమేనని స్పష్టం చేశారు. రైతులను మోసం చేయాలని ప్రయత్నం చేస్తే తాము రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఇక సర్పంచులకు పెండింగ్ బిల్లులపై స్పందిస్తూ... సర్పంచుల పదవీకాలం పూర్తయి ఏడాది అయినా ఇంకా నిధులు విడుదల చేయకపోవడం కాంగ్రెస్ ప్రభుత్వ అసమర్థతను తెలియజేస్తున్నదని మండిపడ్డారు. ప్రజలకు సేవ చేసిన గ్రామస్థాయి ప్రజా ప్రతినిధులు ఆత్మహత్య చేసుకునే పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం తక్షణమే సర్పంచులకు పెండింగ్ బిల్లులను విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

## ప్రజల కళ్లకు గంతలు కట్టి తమ అధికారాన్ని కాపాడుకున్నారు

### ◆ బుజ్జగింపు రాజకీయాలకే కాంగ్రెస్ నాయకులు ప్రాధాన్యం ఇచ్చారు
### ◆కాంగ్రెస్ పై మండిపడ్డ ప్రధాని మోడీ



**హైదరాబాద్ (మన వెలుగు) ఫిబ్రవరి 06 :** సుదీర్ఘ కాలం దేశాన్ని పాలించిన కాంగ్రెస్.. ప్రజల కళ్లకు గంతలు కట్టి తమ అధికారాన్ని కాపాడుకున్నారని ప్రధాని మోడీ అన్నారు. ఆ కాలంలో మరో విధానం గురించి ఆలోచించిన పరిస్థితి లేదని.. బుజ్జగింపు రాజకీయాలకే కాంగ్రెస్ నాయకులు ప్రాధాన్యం ఇచ్చారని మండిపడ్డారు. గురువారం రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాద తీర్మానం సందర్భంగా రాజ్యసభలో ప్రధాని ప్రసంగిస్తూ.. కాంగ్రెస్ పార్టీపై తీవ్ర విమర్శలు చేశారు. సబ్ కా సాత్.. సబ్ కా వికాస్‌లో కాంగ్రెస్‌కు ఇబ్బంది ఏంటో అర్థంకావడం లేదన్నారు. దేశ ప్రజలందరికి సేవ చేసేందుకు మనం ఇక్కడున్నామని.. కానీ, ఫ్యామిలీ ఫస్ట్ అన్నదే కాంగ్రెస్ విధానమని.. నేషన్ ఫస్ట్ అనేది మా విధానమని చెప్పారు."మూడోసారి దేశ ప్రజలు మాకు అవకాశం ఇచ్చారు. ఇంతపెద్ద దేశంలో మాకు మూడోసారి అవకశం దక్కిదంటే మా అభివృద్ధిని ప్రజలు అర్థం చేసుకున్నారు. మా డెవలప్‌మెంట్ మోడల్‌ను సమర్థించారు. మా హయాంలో సమయమంతా దేశ ప్రజల ప్రగతి కోసం వినియోగిస్తున్నాం.కేవలం అర్హులకే లబ్ధి చేకూరేలా పథకాలను రూపొందించి అమలు చేస్తున్నాం. పదేళ్లలో సబ్‌కా సాత్ సబ్‌కా వికాస్ మార్పును గమనిస్తున్నాం. ఎస్సీ, ఎస్టీలను బలోపేతం చేస్తున్నాం. ఓబీసీలకు కాంగ్రెస్ రిజర్వేషన్లు ఇవ్వలేదు. మేం వచ్చాక ఓబీసీల డిమాండ్‌ను నెరవేర్చాం. దేశంలో దివ్యాంగుల గురించి మిషన్ మోడ్‌లో పనిచేస్తున్నాం. దివ్యాంగుల కోసం ఎన్నో రకాల పథకాలు చేపట్టాం. ట్రాన్స్‌జండర్స్ గౌరవంతో బతికేలా చర్యలు తీసుకున్నాం" అని ప్రధాని మోడీ పేర్కొన్నారు.

## కొత్త ఉద్యోగాలు దేవుడు ఎరుగ...

## 2 లక్షలకు పైగా వాలంటీర్ల ఉద్యోగాలు తీసేశారు

### ◆ వైసిపి అధినేత జగన్ మోహన్ రెడ్డి



**అమరావతి ఫిబ్రవరి 06 :** గ్రామ, వార్డు సచివాలయాల్లో పని చేస్తున్న ఉద్యోగుల్ని కూడా ఇతర శాఖల్లో ఎందుకు మారుస్తున్నారని వైసిపి అధినేత జగన్ మోహన్ రెడ్డి ప్రశ్నించారు. వాలంటీర్లను ఎలా మోసం చేశారో, ఉద్యోగుల్ని అలాగే మోసం చేస్తున్నారని ధ్వజమెత్తారు. ఒక్క కొత్త ఉద్యోగం ఇవ్వలేదు కానీ.. 2 లక్షలకు పైగా వాలంటీర్ల ఉద్యోగాలు తీసేశారని విమర్శలు గుప్పించారు. ప్రభుత్వం వచ్చిన వెంటనే ఐఆర్ ఇస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారని, ఇప్పటి వరకు రూపాయి కూడా ఎందుకు ఇవ్వలేదని నిలదీశారు. ఉద్యోగులకు మెరుగైన పిఆర్సీ ఇస్తామని చెప్పి పీఆర్సీ ఛైర్మన్ ను ఇంటికి పంపించేశారని మండిపడ్డారు. ఏ నెలలో ఒకటో తారీఖున ఉద్యోగులకు జీతాలు ఇచ్చారో చెప్పాలని జగన్ అడిగారు.9 నెలల్లో రాష్ట్ర ప్రభుత్వం చేసిన అప్పులు రికార్డులు బద్దలు కొట్టాయని, 9 నెలల్లో బడ్జెటరీ అప్పులే రూ. 80,820 కోట్లు అని, 9 నెలల్లో అమరావతి పేరు చెప్పి చేస్తున్న అప్పు రూ. 52 వేల కోట్లు అని విమర్శించారు. ఎపిఎండిసి ద్వారా మరో రూ. 5 వేల కోట్ల అప్పు చేశారని, 9 నెలల్లోనే ఏకంగా లక్షా 40 వేల కోట్లపైనే అప్పులు చేశారని, ఈ అప్పుడు ఎవరి జేబుల్లోకి పోతున్నాయని నిప్పులు చెరిగారు. ఇన్ని అప్పులు చేసినా సూపర్-6 పథకాలు అమలు చేశారా?, పేదలకేమైనా బటన్లు నొక్కారా? అని జగన్ దుమ్మెత్తిపోశారు.ఇప్పుడు జరుగుతున్నది ఆర్థిక విధ్వంసం కాదా?, వైసిపి హయాంలో 4 పోర్టులు కట్టామని 10 ఫిషింగ్ హార్బర్లు నిర్మించే కార్యక్రమాలు చేశామన్నారు. గత ప్రభుత్వం అమలు చేసిన పథకాలు ఏమైనా కొనసాగుతున్నాయా? అని నిలదీశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ష్యూరిటీ భవిష్యత్ కు గ్యారంటీ అని ప్రచారం చేశారని, బటన్ నొక్కడం గొప్పనా? ముసలావిడ కూడా బటన్ నొక్కుతుంది అని చురకలంటించారు. కూటమి అధికారంలోకి వచ్చి 9 నెలలు అవుతున్నా.. హామీలు గ్యారంటీ అని ఇంటింటికీ బాండ్లు కూడా పంచారని జగన్ దుయ్యబట్టారు.

## 2019కు ముందు నీరు చెట్టు కింద

## ఉన్న నిధులు సుమారు రూ. 900 కోట్లు క్లియర్

### ◆బోగస్ పాస్ పుస్తకాలు, రిజిస్ట్రేషన్లపై మంత్రులు, అధికారులు దృష్టి పెట్టాలి
### ◆విద్యుత్ ఛార్జీలు పెంపు లేదు.. డీఆర్సీ మీటింగ్‌లు రెగ్యులర్‌గా పెట్టాలి
### ◆కేబినెట్ సమావేశం లో ఉన్నతాధికారులకు సిఎం స్పష్టమైన ఆదేశాలు

2లో

# 2019కు ముందు నీరు చెట్టు కింద
## ఉన్న నిధులు సుమారు రూ. 900 కోట్లు క్లియర్

**అమరావతి, ఫిబ్రవరి 06 :** సీఎం చంద్రబాబు నాయుడు అధ్యక్షతన కేబినెట్ సమావేశం గురువారం అమరావతిలో జరిగింది. ఈ సమావేశంలో పలు కీలక అంశాలు చర్చకు వచ్చినట్లు తెలుస్తోంది. అలాగే పలు కీలక ఆదేశాలను ఈ సందర్భంగా ఉన్నతాధికారులకు సీఎం ఇచ్చినట్లు సమాచారం. 2019కు ముందు నీరు చెట్టు కింద ఉన్న నిధులు సుమారు రూ. 900 కోట్లు క్లియర్ చేయాలంటూ ఉన్నతాధికారులకు సిఎం స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. అలాగే 2019కి ముందున్న ఇళ్ళ బకాయిలు కూడా క్లియర్ చేయాలిని సూచించారు. ఈ బకాయిల కోసం పలువురు కార్యకర్తలు, నాయకులు మన చుట్టు తిరుగుతున్నారని ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు గుర్తు చేశారు. అలాగే ఇన్‌ఛార్జ్ మంత్రులు.. జిల్లాలకు వెళ్ళినప్పుడు వీటిపై దృష్టి సారించాలని ఆదేశించారు.ఇక ఈ సమావేశం లో రెవిన్యూపై సుదీర్ఘ చర్చ జరిగింది. ఎవరైనా పనుల కోసం వచ్చినప్పుడు వారికి తేలికగా పనులు అయ్యే విధంగా చూడాలని మంత్రులకు సూచించారు. అదే విధంగా బోగస్ పాస్ పుస్తకాలు, రిజిస్ట్రేషన్లపై మంత్రులు, అధికారులు దృష్టి పెట్టాల్సిన అవశ్యకతను ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు నొక్కి చెప్పారు. అలాగే రెనువబుల్ ఎనర్జీలో అవగాహన ఒప్పందం కుదుర్చుకున్నారన్ని చెప్పారు. ఈ నేపథ్యంలో మనం గ్రౌండింగ్ మీద దృష్టి పెట్టాల్సి ఉందన్నారు. అనంతపురం జిల్లాలో కస్టమ్స్ విభాగం.. ట్రైనింగ్ ఇనిస్టిట్యూట్ ఏర్పాటుపై దృష్టి పెట్టమని వెల్లడించార్ను.మన అధికారులకు సైతం ట్రైనింగ్ అవసరం ఉందన్నారు. ఇక్కడ కూడా మనం ఒక



ఇనిస్టిట్యూట్ ఏర్పాటు చేసుకోవాల్సిన అవసరం అయితే ఉందని చెప్పారు. అధికారులు సైతం ఎప్పటికప్పుడు అప్టేడ్ కావడానికి అవకాశం ఉంటుందన్నారు. సూర్య గర్, కుసుమ పథకాలు తీసుకొచ్చామన్నారు. వాటి ద్వారా మనకు కొంత వరకు విద్యుత్ వస్తుంది... మనం వీటిని బ్యాలెన్స్ చేసుకోవాల్సిన అవసరం అయితే ఉందని తెలిపారు.విద్యుత్ ఛార్జీలు ఒక్క పైసా కూడా పెంచడానికి వీలు లేదని స్పష్టం చేశారు. అందుకు అనుగుణంగా మనం పని చేయాల్సి ఉందన్నారు. డీఆర్‌సీ మీటింగ్‌లు రెగ్యులర్‌గా పెట్టాల్సి ఉందని చెప్పారు. మనకు రావాల్సిన నగదు ఏమిటో ఆ మీటింగుల్లో తెలుసుకోండన్నారు. లిక్కర్‌పై మనం14 శాతం కమిషన్‌పై చర్చ జరిగిందని.. దీనిపై వ్యాపారులకు కూడా నష్టం కలుగకుండా చూసేందుకు మంత్రి వర్గ ఉప సంఘం మరోసారి సమావేశం కావాలని సీఎం చంద్రబాబు ఈ సందర్భంగా ఆదేశించారు.

# గాజాను స్వాధీనం చేసుకుంటాం...!

**గాజా :** ఇజ్రాయిల్ దాడులతో చిన్నాభిన్నమైన గాజా ప్రాంతాన్ని అమెరికా స్వాధీనం చేసుకుంటుందని ఆ దేశ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించారు. ఆ ప్రాంతాన్ని స్వాధీనం చేసుకుని, ఆర్థికంగా అభివృద్ధి చేస్తామని, అక్కడ అపరిమితమైన సంఖ్యలో ఉద్యోగాలను సృష్టిస్తామని, కొత్తగా ఇళ్లను నిర్మిస్తామని వెల్లడించారు. ట్రంప్ ప్రకటన చరిత్రను మారుస్తుందని నెతన్యాహు అభిప్రాయపడ్డారు. ఈ వ్యాఖ్యలపై మధ్య ప్రాచ్యం ఆగ్రహం వ్యక్తం చేసింది. వైట్‌హౌస్‌లో మంగళవారం ఇజ్రాయిల్ ప్రధాని నెతన్యాహుతో ట్రంప్ భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఇజ్రాయెల్, గాజాల మధ్య నెలకొన్న తాజా పరిస్థితులపై ఇరువురు నేతలు చర్చించారు. అనంతరం ఇరువురు నేతలు సంయుక్త పత్రికా సమావేశంలో పాల్గొన్నారు. గాజా ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తామని మాత్రమే ట్రంప్ చెప్పారు. అక్కడ నివసించడానికి ఎవరిని అనుమతిస్తారనే విషయాలు వెల్లడించలేదు. ప్రస్తుతం గాజాలో నివసిస్తున్న పాలస్తీనియన్లందరూ అక్కడ నుండి వెళ్లిపోవాలని, మధ్య ప్రాచ్యంలోని ఇతర దేశాల్లో నివసించాలని అన్నారు. గాజాను తమ ఆధీనంలోకి తీసుకుని, దాడుల కారణంగా ధ్వంసమైన భవనాలన్నింటినీ కూల్చివేసి, పేలని బాంబులను నిర్వీర్యం చేసి, ఇతర ఆయుధాలను అక్కడ నుండి తొలగించి, ఆ ప్రాంతాన్నంతా శుభ్రపరుస్తామని చెప్పారు. ఆర్థికంగా అభివృద్ధి చేయడానికి అవసరమైన వాతావరణాన్ని సృష్టిస్తామన్నారు.



అక్కడ నివసించేవారికి ఇళ్లు కూడా నిర్మిస్తామన్నారు. వేరే ప్రత్యామ్నాయం లేకనే పాలస్తీనియన్లు గాజాకు తిరిగి వెళ్లానుకుంటున్నారని అన్నారు. ప్రమాదకరంగా వున్న భవనాల్లో నివసిస్తూ, అనుక్షణమూ భయం, భయంగా బతుకు వెళ్లదీసే బదులు భద్రత వున్న ఇళ్లలో, మంచి వాతావరణంలో వారు జీవించవచ్చని సూచించారు. గాజాకు అమెరికా బలగాలను పంపే అవకాశం వుందా అని ప్రశ్నించగా అవసరమైన చర్యలు తీసుకుంటామని చెప్పారు. గాజాను స్వాధీనం చేసుకోవడానికి ప్రణాళికలు రచిస్తున్నామని, భవిష్యత్‌లో మధ్యప్రాచ్యంలో పర్యటన సందర్భంగా గాజా, ఇజ్రాయిల్, సౌదీ అరేబియాలను సందర్శిస్తానని ట్రంప్ చెప్పారు. గాజా స్ట్రిప్‌ను మృత్యువు, విధ్వంసాలకు చిహ్నంగా ట్రంప్ అభివర్ణించారు. నరకానికి ప్రవేశద్వారంలా వుందన్నారు. అక్కడ నివసించడం ఏ మాత్రమూ సరికాదన్నారు.

# 105 మంది భారతీయులు రాక

**అమృతసర్ :** వీసా గడువు ముగిసిన, చట్టబద్ధమైన పత్రాలు లేకుండా అమెరికాలో నివసిస్తున్న కొంతమంది భారతీయులను తీసుకొచ్చిన అమెరికా మిలటరీ విమానం బుధవారం మధ్యాహ్నం అమృతసర్ అంతర్జాతీయ విమానాశ్రయంలో దిగింది. మధ్యాహ్నం 1.55గంటలకు ల్యాండ్ అయిన ఈ విమానంలో తొలి విడతగా మొత్తంగా 105మంది భారతీయులు వచ్చారని అధికారులు తెలిపారు. వీరిలో 30మంది పంజాబ్, 33 మంది హర్యానా, మరో 33మంది గుజరాత్‌కు చెందినవారు వున్నారు. మహారాష్ట్ర, యుపిల నుండి ముగ్గురేసి చొప్పున, చండీగఢ్ నుండి ఇద్దరు వున్నారని సంబంధిత వర్గాలు తెలిపాయి. వీరిలో మొత్తంగా 25మంది మహిళలు, 12మంది మైనర్లు, అందరికన్నా అతి పిన్న వయస్కుడు నాలుగేళ్ల చిన్నారి అని ఆ వర్గాలు తెలిపాయి. 25ఏళ్లలోపు వయస్సున్నవారు 48మంది వున్నారు. టెక్సాస్ నుండి బయలుదేరిన ఈ విమానంలో 11మంది విమాన సిబ్బంది, ఈ తరలింపు ప్రక్రియను పర్యవేక్షిస్తున్న 45మంది అమెరికా అధికారులు




కూడా వున్నారు. కచ్చితంగా ఎంతమంది వచ్చారనే విషయమై ఇంతవరకు అధికారిక ప్రకటన లేదు. 205మంది భారతీయులను అమెరికా విమానంలో పంపినట్లు తొలుత వార్తలు వచ్చాయి. వెనక్కి పంపే ముందు ప్రతి ఒక్కరి రికార్డులను పరిశీలించినట్లు ఢిల్లీలోని అమెరికా ఎంబసీ అధికారులు తెలిపారు. రాబోయే రోజుల్లో మరిన్ని విమానాలు భారత్‌కు రానున్నాయని తెలిపారు. అమెరికా విమానంలో వచ్చిన భారతీయుల కోసం విమానాశ్రయంలో కౌంటర్లను ఏర్పాటు చేసినట్లు పంజాబ్ డిజిపి గౌరవ్ యాదవ్ తెలిపారు.

# రాజ్యాంగంపై బిజెపి, ఆర్‌ఎస్‌ఎస్ దాడి

**పాట్నా :** అంబేద్కర్ వంటి ప్రముఖ దళిత నాయకులపట్ల గౌరవం నటిస్తూ ప్రజల్ని మోసం చేస్తున్న బిజెపి- ఆర్‌ఎస్‌ఎస్ కూటమి నుంచి రాజ్యాంగం దాడికి గురవుతోందని కాంగ్రెస్ నాయకులు రాహుల్‌గాంధీ విమర్శించారు. ప్రముఖ దళిత స్వాతంత్ర్య సమరయోధుడు, కాంగ్రెస్ కార్యకర్త జగ్‌లాల్ చౌదరి జయంతి సందర్భంగా పాట్నాలో బుధవారం నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఢిల్లీలో అసెంబ్లీ ఎన్నికల్లో ఓటు వేసిన తరువాత, విమానంలో ఇక్కడకి చేరుకున్నట్లు రాహుల్ తెలిపారు. దళితులు, గిరిజనులు, బిసిలకు అన్ని రంగాల్లోనూ మెరుగైన ప్రాతినిధ్యం కల్పించాలని, కేవలం రాజకీయ ప్రాతినిధ్యం మాత్రమే సరిపోదని తెలిపారు. అధికార యంత్రాంగం, ప్రైవేటు రంగాల్లోనూ వీరు నాయకులుగా ఎదగాలని రాహుల్ పిలుపునిచ్చారు. 'రాజ్యాంగం అమలులో ఉన్నంత వరకు, దళితులు, సమాజంలోని ఇతర అణగారిన వర్గాలు మెరుగైన జీవితాన్ని ఆశించవచ్చు. బిజెపి- ఆర్‌ఎస్‌ఎస్‌కు ఇది తెలుసు, కాబట్టి వారు రాజ్యాంగంపై దాడి చేస్తారు, కానీ బహిరంగంగా కాదు' అని రాహుల్ పేర్కొన్నారు. 'ప్రధానమంత్రి నరేంద్ర మోడీ రాజ్యాంగం ముందు, అంబేద్కర్ విగ్రహం ముందు నమస్కరిస్తున్నట్లు మీరు చూడవచ్చు. కొంతమంది ఆర్‌ఎస్‌ఎస్ నాయకులు అంబేద్కర్‌కు భక్తి గీతాలు పాడటం కూడా చూడవచ్చు. వీరంతా అంబేద్కర్ ప్రతిపాదించిన ఆదర్శాలకు వ్యతిరేకంగా పనిచేస్తూ అలా నటిస్తారు' అని రాహుల్ విమర్శించారు. మీడియా రంగంలో దళితుల సంఖ్య తక్కువగా ఉందని, అందుకే దళిత సమస్యలకు ప్రాముఖ్యత లభించదని తెలిపారు.

# నేరస్తులుగా చిత్రీకరిస్తారా...?

**అట్లాంటా :** రెండోసారి అధికారంలోకి వచ్చిన వెంటనే అధ్యక్షుడు ట్రంప్ తీసుకుంటున్న చర్యలు, వాటిని అమలు చేస్తున్న తీరు పట్ల అమెరికా వ్యాప్తంగా ప్రజల్లో తీవ్ర నిరసనలు వెల్లువెత్తుతున్నాయి. చట్టబద్ధమైన పత్రాలు లేకుండా దేశంలో నివసిస్తున్న వారిని అత్యంత అమానవీయంగా వారి స్వదేశాలకు పంపుతున్న తీరు పట్ల సర్వత్రా వ్యతిరేకత వ్యక్తమవుతోంది. సరైన పత్రాలు లేవని లేదా క్రిమినల్ నేరాల్లో దోషులనే ఆరోపణలతో ఫెడరల్ ఇమ్మిగ్రేషన్ అధికారులు చాలామందిని అరెస్టు చేస్తున్నారు. వారు నిజానికి ఎలాంటి నేరాల్లోనూ నిందితులు కాదు. అధికారులు దాడులు చేసి, రోజుకు దాదాపు 800 నుండి వెయ్యి మందిని అరెస్టు చేస్తున్నారు. ఈ పరిస్థితుల్లో మైగ్రెంట్లను నేరస్తులుగా చిత్రీకరిస్తున్నారని, వారి ప్రాథమిక హక్కులను ఉల్లంఘిస్తున్నారంటూ ట్రంప్ ప్రభుత్వంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇమ్మిగ్రేషన్ కస్టమ్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ (ఐసిఇ) సోషల్‌మీడియా వేదికల ద్వారా తన ఆపరేషన్ గురించి చెబుతున్న వాటికి వాస్తవిక పరిస్థితులకు అసలు పొంతన లేదని చెబుతున్నారు. తుపాకులను కలిగి వున్నారని, మాదకద్రవ్యాలు వున్నాయని, హత్యలకు, లైంగిక దాడులకు పాల్పడ్డారని ఇలా




క్రిమినల్ నేరాల ఆరోపణలతో ఈ తరలింపు ప్రక్రియ సాగుతోంది. గత వారం ఐసిఇ చేసిన అరెస్టులకు ఈ కేసులకు సంబంధమే లేదు. దీనిపై ఎన్‌బిసి న్యూస్ సోదాహరణలతో వార్తా కథనాలు అందజేసింది. ఎన్‌బిసి న్యూస్ ప్రకారం కేవలం 613 అరెస్టులు మాత్రమే క్రిమినల్ అరెస్టులుగా పరిగణించారని, మిగిలిన 566మందిలో 47శాతం మంది సరైన పత్రాలు లేకుండా నివసిస్తున్నవారని ఆ నివేదిక పేర్కొంది. వీరందరినీ కలిపి ఐసిఇ నిర్బంధ శిబిరాల్లో పెట్టి, ఆ తర్వాత వారిని వారి దేశాలకు అమానవీయ రీతిలో తరలిస్తున్నారని వివరించింది.

# అంతర్జాతీయ సవాళ్ల పరిష్కారానికి ఇయుతో కలిసి పనిచేస్తాం

**బీజింగ్ :** అంతర్జాతీయంగా ఎదుర్కొంటున్న సవాళ్లను పరిష్కరించడంలో యూరోపియన్ యూనియన్(ఇయు)తో కలిసి పనిచేసేందుకు సుముఖంగా వున్నట్లు చైనా పేర్కొంది. సహకారాన్ని పెంచుకునేందుకు ఇయు విశ్వసనీయమైన భాగస్వామిగా మారుతుందని ఆశిస్తున్నామని, దానితో సంబంధాలకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నామని చైనా విదేశాంగ శాఖ ప్రతినిధి లిన్ జియాన్ బుధవారం పేర్కొన్నారు. ఇప్పటికే చైనా, కెనడా, మెక్సికో దేశాల దిగుమతులపై అదనపు సుంకాలు విధించిన ట్రంప్ ఇయు ఉత్పత్తులపై కూడా విధించే అవకాశాలు వున్నాయని భావిస్తున్నారు. ఈ నేపథ్యంలో అమెరికా అధ్యక్షుడితో చర్చలు జరపాలని భావిస్తున్నట్లు ఇయు వాణిజ్య చీఫ్ మంగళవారం తెలిపారు. ట్రంప్‌తో యురోపియన్ కమిషన్ అధ్యక్షురాలు ఉర్సులా వాన్ డెర్ లేయన్ జరపబోయే చర్చలేవీ అంత సాఫీగా జరగకపోవచ్చని భావిస్తున్నారు. ట్రంప్ టారిఫ్‌ల బెదిరింపులతో ఇయు సంబంధాలు కొంతమేర దెబ్బతింటున్న పరిస్థితుల్లో బీజింగ్, బ్రస్సెల్స్ మధ్య సంబంధాలపై పునరాలోచన చేయాలని ఉర్సులా వాన్ డెర్ లేయన్ వంటి వారు యోచిస్తున్నారు. రష్యాతో చైనా సంబంధాలు, వాణిజ్యపరమైన ఉద్రిక్తతల కారణంగా ఇయు, చైనా సంబంధాలు ఇబ్బందుల్లో పడ్డాయి. మంగళవారం



బ్రస్సెల్స్‌లో లేయన్ మాట్లాడుతూ, చైనాతో సంబంధాల్లో ఉద్రిక్తతలు తగ్గించుకోవడానికే ఇయు చూస్తుందని చెప్పారు. వాణిజ్య, పెట్టుబడుల సంబంధాలను విస్తరించుకోవడానికి, ఒప్పందాలు కుదుర్చుకోవడానికి కూడా అవకాశాలు వున్నాయన్నారు. ఆ ఒప్పందాలు ఏమిటన్న వివరాలు ఆమె వెల్లడించలేదు. గతేడాది అక్టోబరులో చైనా తయారీ ఎలక్ట్రిక్ వాహనాలపై అప్పటికే వున్న సుంకాలకు అదనంగా ఇయు మరో 10శాతం సుంకాలు విధించింది. ఈ చర్యకు బీజింగ్ తీవ్ర నిరసన వ్యక్తం చేసింది. దీంతో బ్రాందీ వంటి కొన్ని ఇయు ఉత్పత్తులు చైనా మార్కెట్‌లో ప్రవేశించడానికి అడ్డంకులను చైనా పెంచింది.

# ముస్లిం ఆధ్యాత్మిక నాయకుడు ఆగా ఖాన్ మృతి


**పారిస్ :** హార్వర్డ్ అండర్ గ్రాడ్యుయేట్ గా 20 సంవత్సరాల వయసులో ప్రపంచంలోని లక్షలాది మంది ఇస్మాయిలీ ముస్లింలకు ఆధ్యాత్మిక నాయకుడిగా మారిన ఆగా ఖాన్(88) మృతి చెందారు. అభివృద్ధి చెందుతున్న దేశాలలో ఇళ్ళు, ఆసుపత్రులు, పాఠశాలలను నిర్మించడానికి బిలియన్ల డాలర్ల కుమ్మరించారు. ఆయన మృతిని ఆగా ఖాన్ డెవలప్‌మెంట్ నెట్‌వర్క్ మరియు ఇస్మాయిలీ మత సంఘం ప్రకటించాయి. ఆయన వారసుడిని ఆయన వీలునామాలో నియమించారు. ఇది లిస్బన్‌లో అతని కుటుంబం, మత పెద్దల సమక్షంలో పేరును బహిరంగంగా ప్రకటించే ముందు



చదవబడుతుంది. ఎప్పుడన్నది ప్రకటించలేదు. ఇస్మాయిలీ కమ్యూనిటీ వెబ్‌సైట్ ప్రకారం, వారసుడిని అతని మగ సంతానం లేదా ఇతర బంధువుల నుండి ఎంపిక చేస్తారు.

# ఢిల్లీలో 58 శాతం పోలింగ్

**న్యూఢిల్లీ:** ప్రధాన పార్టీలన్నీ ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ సాయంత్రం 5 గంటల వరకూ 58 శాతం నమోదైనట్లు అధికారులు తెలిపారు. ఈశాన్య ఢిల్లీలో అత్యధికంగా 63.83 శాతం పోలింగ్ నమోదు కాగా, అత్యల్పంగా సౌత్ ఈస్ట్ ఢిల్లీలో 53.77 శాతం నమోదైంది. ఈస్ట్ ఢిల్లీలో 58.98 శాతం, న్యూఢిల్లీలో 54.37, షాదారాలో 61.35, సౌత్ ఢిల్లీలో 55.72, నార్త్ ఢిల్లీలో 57.24, వెస్ట్ ఢిల్లీలో 57.42, సెంట్రల్ ఢిల్లీలో 55.24, సౌత్ వెస్ట్ ఢిల్లీలో 58.86, నార్త్ వెస్ట్‌లో 58.05 శాతం పోలింగ్ నమోదైంది. సీలాంపూర్, జాంగ్‌పుర, కస్తూర్బా నగర్‌లో నకిలీ ఓట్లు పోలవుతున్నాయని బిజెపి నేతలు ఆరోపించడంతో అధికారులు, పోలీసు యంత్రాంగం అప్రమత్తమయ్యాయి. ఆ ఆరోపణల్లో ఎలాంటి వాస్తవం లేదని అధికారులు ప్రకటించారు. సీలంపూర్‌లో ఓటింగ్ జరగలేదని పోలీసులు ఖండించారు. కస్తూర్బా నగర్‌లో ఇద్దరు మోసపూరితంగా ఓటు వేయడానికి ప్రయత్నించారని, వారిని పట్టుకుని విచారిస్తున్నారని తెలిపారు. సీలంపూర్‌లో బిజెపి నకిలీ ఓటింగ్ ఆరోపణల తరువాత, పార్టీకి చెందిన మరికొంతమంది నాయకులు పోలింగ్ బూత్ వెలుపల నినాదాలు చేయడం ప్రారంభించారు. ఢిల్లీ పోలీసులు ఆ ప్రాంతంలో మోహరించిన భద్రతను సూచిస్తూ ఆరోపణలను తోసిపుచ్చారు. అదనపు పోలీసులు, పారామిలిటరీ దళాలను కూడా మోహరించారు.




# యుజిసి డ్రాఫ్ట్ నిబంధనలు సమాఖ్య సూత్రాలకు విరుద్ధం

**బెంగళూరు :** యుజిసి డ్రాఫ్ట్ నిబంధనలను బిజేపియేతర రాష్ట్రాల విద్యా మంత్రులు తీవ్రంగా విమర్శించారు. బెంగళూరులో బుధవారం జరిగిన బిజెపియేతర రాష్ట్రాల విద్యా శాఖ మంత్రుల సమావేశంలో ఈ నిబంధనలకు వ్యతిరేకంగా 15 అంశాల తీర్మానాన్ని ఆమోదించారు. ముసాయిదాలో సవరణలు, ప్రతిపాదనలు సమాఖ్య సూత్రాలకు విరుద్ధంగా ఉన్నాయని మంత్రులు విమర్శించారు. విశ్వవిద్యాలయాలు, కళాశాలల్లో ఉపాధ్యాయులు, విద్యా సిబ్బంది నియామకం, పదోన్నతికి సంబంధించిన నిబంధనలను మంత్రులు విమర్శించారు. కొత్త విద్యా విధానం 2020 ఆధారంగా ఉన్నత విద్యా సంస్థలకు గ్రేడింగ్ ఇచ్చే ప్రక్రియను కూడా వ్యతిరేకించారు. ఈ డ్రాఫ్ట్ నిబంధనలను ఉపసంహరించుకోవాలని కేంద్రాన్ని డిమాండ్ చేశారు. ఈ సమావేశం అనంతరం కర్ణాటక ఉన్నత విద్యాశాఖ మంత్రి ఎంసి సుధాకర్ విలేకరులతో మాట్లాడారు. బిజెపితో పొత్తు పెట్టుకున్న పార్టీలు కూడా యుజిసి డ్రాఫ్ట్ నిబంధనలను వ్యతిరేకిస్తున్నాయని చెప్పారు. ఆంధ్రప్రదేశ్‌లోని టిడిపి, బీహార్‌లోని జెడియు, లోక్ జనశక్తి పార్టీ ఇందుకు ఉదాహరణ అని తెలిపారు. పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం కూడా ఈ ముసాయిదాను పరిశీలించడానికి నిపుణుల కమిటీ ఏర్పాటు చేసిందని తెలిపారు. 'కేంద్ర ప్రభుత్వాన్ని తక్షణమే ఈ నిబంధనలు ఉపసంహరించుకోవాలని, రాష్ట్రాలతో సమిష్టిగా సంప్రదింపులు జరపాలని తీర్మానంలో కోరాం. కేంద్ర నిర్ణయం తరువాత, తదుపరి చర్యపై నిర్ణయం తీసుకుంటాం' అని చెప్పారు. 'యుజిసి డ్రాఫ్ట్‌లో వైస్-ఛాన్సలర్ల నియామకంలో రాష్ట్రాలకు ఎటువంటి అధికారం లేదు. పైగా గవర్నర్‌కు పూర్తి అధికారం ఇవ్వబడింది. నిజానికి విశ్వవిద్యాలయాల మౌలిక సదుపాయాల అభివృద్ధి, సిబ్బంది నియామకం, జీతం, ఇతర అంశాలతో సహా అన్ని విధులను రాష్ట్ర ప్రభుత్వాలు నిర్వహిస్తాయి' అని మంత్రి తెలిపారు.

TEL:T/TG/2024/0814
మన వెలుగు
ప్రతి వార్త ప్రజల వైపు తెలుగు దినపత్రిక
MANA VELUGU TELUGU DAILY



## అడిషనల్ కలెక్టర్ కి వినతి పత్రం అందించిన బీసీ హక్కుల సాధన సమితి



**నిర్మల్ ప్రతినిధి (మన వెలుగు) ఫిబ్రవరి 06 :** అడిషనల్ కలెక్టర్ కి వినతి పత్రం అందించిన బీసీ హక్కుల సాధన సమితి. కామ్రేడ్ ఎస్ విలాస్ సిపిఐ జిల్లా కార్యదర్శి మరియు కామ్రేడ్ భూక్య రమేష్ సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎన్ శ్రీనివాసచారి బీసీ హక్కుల సంఘం నిర్మల్ శ్రీనివాస వర్మ కాల్వ నరసయ్య వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు ఈ సందర్భంగా కామ్రేడ్ ఎస్ విలాస్ మాట్లాడుతూ భారత రాజ్యాంగం ఈ దేశంలో ప్రజలందరికీ జాతి కుల వర్గ లింగ వివక్షత లేకుండా సమానత్వాన్ని సమాన అవకాశాలను కల్పిస్తామని హామీ ఇచ్చింది కేంద్రంలో రాష్ట్రంలో సగానికి పైగా ఉన్న బీసీల జీవన ప్రమాణాలను పెరగకుండా ఎన్నటికీ అభివృద్ధి సాధ్యం కాదు అందుకని సామాజిక న్యాయం సమగ్ర అభివృద్ధి జరగాలంటే అన్ని రంగాలలో సంపద అంతా వికేంద్రీకరణ జరగాలని అన్నారు ఈ సందర్భంగా డిమాండ్ చేస్తూ దేశ జన గణనలో కుల గణన జరపాలని ఈ పార్లమెంట్ సమావేశాల్లోనే బీసీలకు 50 శాతం చట్టసభల్లో రిజర్వేషన్ బిల్లు పెట్టి అమలు పరచాలని కేంద్రంలో బీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలని రెండు లక్షల కోట్లతో బీసీ సంక్షేమ అభివృద్ధి కొరకు బడ్జెట్లో నిధులు కేటాయించాలని అన్నారు కామ్రేడ్ శ్రీనివాస చారి బీసీ సంఘం మాట్లాడుతూ రాష్ట్రంలో బీసీ జనాభా ప్రాతిపదికన స్థానిక సంస్థల్లో రిజర్వేషన్ కల్పించిన తర్వాతే ఎన్నికలు నిర్వహించాలని అన్నారు బడ్జెట్లో నిధులు జనాభా ప్రాతిపదికన కేటాయించాలి ఉపాధి అభివృద్ధిపై ఖర్చు చేయాలి సబ్సిడీ రుణాలు వృత్తిదారులకు అందించాలి బీసీ అట్రాసిటీ చట్టాన్ని రూపొందించాలని అమలు చేయాలి అన్ని జిల్లాల్లో బీసీ భవనాల నిర్మించాలని అన్నారు. అడిషనల్ కలెక్టర్ కు బీసీ హక్కుల సాధన సమితి ద్వారా వినతి పత్రం అందించి ముగించారు

## కవులు కళాకారుల సమ్మేళనాన్ని జయప్రదం చేయండి

### - రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆష్ట దిగంబర్



**నిర్మల్ ప్రతినిధి (మన వెలుగు) ఫిబ్రవరి 06 :** తెలంగాణా భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో తెలంగాణ సాంస్కృతిక కళా సంస్థ పన్నెండవ వార్షికోత్సవం సందర్భంగా ఈ నెల పదకొండవ తారీఖున జరిగే కవులు, కళాకారుల సమ్మేళనాన్ని విజయవంతం చేయాలనీ ఉమ్మడి జిల్లాల ఇంచార్జి తెలంగాణ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆష్ట దిగంబర్ ఒక ప్రకటనలో తెలియజేసారు. ఈ కార్యక్రమానికి నిర్మల్ జిల్లాతో పాటుగా నిజామాబాదు, కరీంనగర్ జిల్లాలకు చెందిన కళాకారులు హాజరు కానున్నారని ఆట, మాట, పాట, పద్యం, గద్యం అంశాలే కాకుండా కూచిపూడి, భరతనాట్యం, గుస్సాడి, ఒగ్గుడోలు, దింసా తదితర కళారూపాలను ప్రదర్శిస్తున్నట్టు ఆయన తెలిపారు.పన్నెండవ వార్షికోత్సవ సందర్భంగా వివిధ శాఖ మంత్రులతో పాటుగా తెలంగాణ సాంస్కృతిక సారధి చైర్మన్ వెన్నెల గద్దర్ హాజరు కానున్న నేపథ్యంలో కళాకారుకారులకి సన్మాన కార్యక్రమాలు ఉంటాయని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో గోనుగొప్పుల రాజశేఖర్, మొగలి మమత, బన్నీ, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## నిర్మల్, భైంసాలో మహిళా జిల్లా అధ్యక్షురాలి పర్యటన



**ముధోల్ (మన వెలుగు) ఫిబ్రవరి 06 :** మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు దుర్గా భవాని శుక్రవారం నిర్మల్, భైంసాలో పర్యటించనున్నారు. రానున్న స్థానిక ఎన్నికల దృష్ట్యా మహిళలకు 50 శాతం రిజర్వేషన్‌పై అవగాహన కల్పించనున్నారు. అలాగే, కాంగ్రెస్ మహిళా సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని కూడా చేపట్టనున్నట్లు ఆమె ఓ ప్రకటనలో వెల్లడించారు.కాంగ్రెస్ పార్టీ మహిళా నాయకత్వాన్ని బలోపేతం చేసేందుకు ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మహిళలు, కాంగ్రెస్ కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని ఆమె కోరారు.

## అంబులెన్స్ లోనే ప్రసవించిన మహిళ



**ముధోల్ (మన వెలుగు) ఫిబ్రవరి 06** :తానూరు మండలం ఎల్వి గ్రామానికి చెందిన శివానికి గురువారం తెల్ల వారు జామున పురిటి నొప్పులు రావడంతో 108 కి సమాచారం అందించారు ఆమెను ఆసుపత్రికి తరలించే క్రమంలో బోరుసా గ్రామ సమీపంలో నొప్పులు అధికమై అంబులెన్సులోనే ప్రసవించినట్లు ఈఎంటి మొయినుద్దీన్, పైలెట్ సోనభ తెలిపారు. తల్లి బిడ్డ సంక్షేమంగా ఉన్నట్లు వెల్లడించారు.

## అంబేద్కర్ విగ్రహం కొరకు

### నిధులు మంజూరు చేయండి



**ముధోల్ (మన వెలుగు) ఫిబ్రవరి 06 :** భైంసాలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బాసర మండలంలోని బిద్రేలి గ్రామం అంబేద్కర్ సంఘం సభ్యులు ముధోల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్– మాజీ శాసనసభ్యులు బోస్లే నారాయణ్ రావు పటేల్ కి మర్యాదపూర్వకంగా కలిసి గ్రామంలో అంబేద్కర్ విగ్రహనికి నిధులు మంజూరు చేయాలని కోరారు. సంఘం సభ్యుల విన్నపానికి సానుకూలంగా స్పందించి నిధులు మంజూరుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు శంకర్ చంద్రే, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సరిహద్దు ప్రాంతాల్లో చెక్ పోస్ట్ ఏర్పాటు




**ముధోల్ (మన వెలుగు ) ఫిబ్రవరి 06 :** ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల కోడ్ విధించడంతో తానూర్ మండలంలోని బేల్ తరోడా చెక్ పోస్ట్, మహారాష్ట్ర సరిహద్దు, జౌల(బి) గ్రామ మహారాష్ట్ర సరిహద్దు వద్ద రెండు పోలీస్ చెక్ పోస్ట్ లను ఏర్పాటు చేసినట్లు తానూర్ ఎస్సై రమేష్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్సీ కోడ్ అమలులో భాగంగా రెండు చెక్ పోస్ట్ లు ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. ఎన్నికల కోడ్ ఉల్లంఘించి మద్యం డబ్బులు సరఫరా చేస్తే సీజ్ చేస్తామని హెచ్చరించారు. రోజువారిగా మహారాష్ట్ర సరిహద్దు ప్రాంతాల్లో తనిఖీలు చేపడుతున్నామని వెల్లడించారు. ప్రత్యేకంగా మహారాష్ట్రకు దగ్గరగా ఉన్న గ్రామాలపై పోలీసులు నిఘా నిర్వహించడం జరిగిందని తెలిపారు. అక్రమంగా డబ్బులు మద్యం సరఫరా చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకొని కేసులు నమోదు చేయడం జరుగుతుందని ఎస్ఐ తెలిపారు.

## భరోసా సెంటర్ ద్వారా బాధిత మహిళలకు రక్షణ





**రామగుండం (మన వెలుగు) ఫిబ్రవరి 06 :** పోలీస్ కమీషనరేట్ మంచిర్యాల జోన్ లో బాధిత మహిళలు లేదా బాలికలకు వైద్యం,కౌన్సిలింగ్, అన్ని రకాల సేవలు అందించడంతో పాటు వారికి పోలీస్ అండగా ఉందనే మనోధైర్యం కల్పించడం కోసం ఏర్పాటు చేసిన భరోసా సెంటర్ ప్రారంభించి సంవత్సరకాలం అవుతున్న సందర్భంగా వార్షికోత్సవ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి మంచిర్యాల డిసిపి భాస్కర్ హాజరై భరోసా సిబ్బంది తో కలసి కేక్ కట్ చేసి అనంతరం బాధితులతో మాట్లాడి భరోసా కల్పించి వారికి సహాయం చేయడం జరిగింది.ఈ సందర్భంగా డిసిపి మాట్లాడుతూ.. భరోసా కేంద్రం ద్వారా బాధిత మహిళలు, బాలికలకు న్యాయం జరిగేలా కృషి చేస్తామన్నారు. భరోసా కేంద్రాలలో దేశంలోనే తెలంగాణ ముందంజలో ఉందని తెలిపారు. భరోసా సహాయ కేంద్రాలు సమగ్రమైన సహాయాన్ని అందించడానికి మరియు ఆపదకు లోనైన వారికి పోలీస్ స్టేషన్లకు, ఆసుపత్రులకు దూరంగా సురక్షితమైన వాతావరణంలో చేయూత అందించడానికి ఏర్పాటు చేయబడ్డాయి. హింస మరియు లైంగిక వేధింపులకు గురైన పిల్లలు, స్త్రీలు మరల ఇటువంటి వాటి బారిన పడకుండా చూడడమే భరోసా సెంటర్ యొక్క ముఖ్య లక్ష్యం అన్నారు. లైంగిక వేధింపులకు గురైన బాధిత మహిళల కు లేదా బాలికలకు సంబందించిన కేసు పోలీస్ స్టేషన్ లో నమోదు కాబడిన సమయం నుండి బాధితులకు అండగా ఉంటూ వారి మానసిక పరిస్థితి గురించి తెలుసుకుంటూ వారికి భరోసా కల్పిస్తూ మరియు భరోసా సెంటర్ల గురించి అందరికీ అవగాహన కల్పిస్తున్న భరోసా సెంటర్ సిబ్బందిని డిసిపి అభినందించారు.ఈ కార్యక్రమంలో మంచిర్యాల ఏసీపీ ఆర్. ప్రకాష్,మంచిర్యాల రూరల్ సీఐ అశోక్,మహిళ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ నరేష్ కుమార్, సీసీసీ నస్పూర్ ఎస్ఐ సుగునాకర్ మంచిర్యాల టౌన్ ఎస్ఐ వినీత,మంచిర్యాల జిల్లా షి టీమ్ ఎస్ఐ హైమ,షి టీమ్ సిబ్బంది,భరోసా సెంటర్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఆవు దూడ గుర్తుపై ఓటు వేసి గెలిపించండి


### - అధ్యక్ష అభ్యర్థి చంద్ర రెడ్డి విజ్ఞప్తి





**కూకట్పల్లి (మన వెలుగు) ఫిబ్రవరి 06 :** కూకట్ పల్లి డివిజన్ పాపిరెడ్డి నగర్ బస్తీలో శుక్రవారం జరిగే సంక్షేమ సంఘం ఎన్నికల్లో బస్తీకి చెందిన ఇంటి యజమానులందరూ ఆవు దూడ గుర్తుపై ఓటు వేసి అధ్యక్షుడిగా మరోమారు గెలిపించాలని ఊట్ల చంద్రారెడ్డి బస్తీ వాసులకు విజ్ఞప్తి చేశారు. ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు పోలింగ్ కొనసాగుతుందని ప్రతి ఒక్కరు తమ విలువైన ఓటు హక్కును వినియోగించుకోవాలని తెలిపారు. బస్తీలోని రోడ్ నెంబర్ 9 లో గల శ్రీ నల్ల పోచమ్మ తల్లి ఆలయంలో పోలింగ్ జరుగుతుందన్నారు. స్టీరింగ్ కమిటీ సభ్యులు ఇచ్చిన ఐడి కార్డుతో పాటుగా ప్రభుత్వ గుర్తింపు కార్డు (ఆధార్ , డ్రైవింగ్ లైసెన్స్ ,ఓటర్ ఐడి )ఏదైనా ఒకటి వెంట తీసుకుని వచ్చి ఓటును వినియోగించుకోవాలని చంద్రారెడ్డి సూచించారు. ఆవు దూడ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో అధ్యక్షుడిగా మరోమారు గెలిపించాలని బస్తి వాసులకు చంద్రారెడ్డి విజ్ఞప్తి చేశారు.

## 10 కోట్ల నిధులు మంజూరు చేయించిన ఎమ్మెల్యే



**నిర్మల్ ప్రతినిధి (మన వెలుగు) ఫిబ్రవరి 06 :** ముధోల్ నియోజకవర్గం లోని పలు గ్రామాల్లో ఎస్సి, ఎస్. టి. సబ్ ప్లాన్ కింద సీసీ రోడ్లు, డ్రైనేజీల నిర్మాణానికి 10 కోట్ల రూపాయల(ఎస్.సి.పి) నిధులు మంజూరు చేయించిన ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ కు ధన్యవాదములు తెలియజేస్తున్నాము.. చుచుంద్ 30 లక్షలు, జూండా 30 లక్షలు, ధార్ కుభీర్ 35 లక్షలు, మచ్కల్ కు 25 లక్షలు, కారేగం 30 లక్షలు, దోడ పూర్ 25 లక్షలు,సాలపూర్ 25 లక్షలు, కుప్టి కి 25 లక్షలు, ఎల్వత్ కు 30 లక్షలు, తొండాలకు 25లక్షలు, న్యూ మొహాలకి 30 లక్షలు, బామ్ని కె 30 లక్షలు, అందకూరు 35 లక్షలు, వెంకుర్ 35 లక్షలు, కల్లూరు 35 లక్షలు, బాడ్గాం 15 లక్షలు, తిమ్మాపూర్ 20 లక్షలు, మీర్జాపూర్ 20 లక్షలు, వాటోలి కి 20 లక్షలు, సిరాల కు 20 లక్షలు, రాజురా కు 20 లక్షలు, బాకోట్ కు 20 లక్షలు, పాంగ్రాకు 15 లక్షలు, బెల్గాంకు 15 లక్షలు, ముదగల్ కు 20 లక్షలు, వెంకటాపూర్ కు 15 లక్షలు, చించాలకు పదిహేను లక్షలు, రూవికి 15 లక్షలు, సావ ర్ గాంకు 20 లక్షలు, మైలాపూర్ 20 లక్షలు, వాడో నాకు 20 లక్షలు, కళ్యాణికి 20 లక్షలు, వాస్తాపూర్ కు 20 లక్షలు, బాగాపూర్ కు 20 లక్షలు, జోరు పూర్ కు 20 లక్షలు, పంచ గుడికి 15 లక్షలు, అర్లికే గ్రామానికి 10 లక్షలు, డోంగార్ గావ్ కు 10 లక్షలు, మోత్కపెల్లి కి 10 లక్షలు, తిమ్మాపూర్ జి కి 10 లక్షలు, నందన్ కు 20 లక్షలు, అంబకంటికి 20 లక్షలు, వడ్ గాం గ్రామానికి 35 లక్షల నిధులు మంజూరు అయినట్లు తెలిపారు. జి ఓ ఆర్ టి నెంబర్ 78 ప్రకారం సి ఆర్ ఆర్. గ్రాంట్ నిధులు విడుదల కావడం

## మాత రమాబాయి అంబేద్కర్ జయంతిని జయప్రదం చేయాలి




**ముధోల్ (మన వెలుగు) ఫిబ్రవరి 06 :** రాజ్యాంగ నిర్మాత డా.బి.ఆర్.అంబేద్కర్ సతీమణి రమాబాయి 127వ జయంతి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నాగ్ సేన్ నగర్ లోని భీమ్ సేన యూత్ సభ్యులు అన్నారు. శుక్రవారం ముధోల్ మండల కేంద్రంలోని నాగ్ సేన్ నగర్ శాంతి శీల్ బుద్ధ విహార్ లో మాత రమాబాయి జయంతి కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి అతిథులుగా ముధోల్ ఎమ్మెల్యే రామారావు పటేల్, మాజీ ఎమ్మెల్యే లు నారాయణ రావు పటేల్, విఠల్ రెడ్డి, ఎస్సి ఫర్ ఎస్సిస్ రైట్స్ సంస్థాపకులు సాయిలు మైసేకర్ పాల్గొననున్నట్లు పేర్కొన్నారు. పంచశీల్ ధ్వజారోహన, జ్యోతి ప్రజ్వలన, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. బుద్ధ భీం గీతాలపన కార్యక్రమం ప్రముఖ గాయకులు నాగిని గాయక్వాడ్, సురేష్ రంజ్వే ఆధ్వర్యంలో జరుగుతుందని తెలిపారు. కావున అంబేద్కర్ సంఘాల నాయకులు, కావున భారతీయ బౌద్ధ మహాసభ నాయకులు, మండల అధ్యక్షులు, బౌద్ధచార్యులు, కేంద్రీయ శిక్షకులు, కార్యకర్తలు, బౌద్ధ ఉపాసకులు, ఉపాసికలు, బౌద్ధ బంధువులు హాజరవ్వాలని పిలుపునిచ్చారు.

## చెక్ పోస్ట్ వద్ద ఒక లక్ష 33వేల నగదు పట్టివేత



**ముధోల్ (మన వెలుగు ) ఫిబ్రవరి 06 :** పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో పోలీసులు విస్తృతంగా వాహనాల తనిఖీలు చేపట్టగా మహారాష్ట్ర వైపు నుండి టాటా ఏసీ ట్రాలీ భైంసా వైపు వస్తుండగా తానూర్ మండలంలోని బెల్ తరోడా చెక్ పోస్ట్ వద్ద పోలీసులు వాహనం ఆపి చెక్ చెయ్యాగా ఒక లక్ష 33 వెల నగదు డబ్బు పట్టుబడింది. నర్సింలు అనే వ్యక్తి వద్ద రూ,1లక్షలు 33వెల 30రూపాయాలు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ రమేష్ తెలిపారు. నగదుకు సంబంధించిన పత్రాలు లేకపోవడంతో స్వాదీనం చేసి డబ్బులు సీజ్ చేసినట్టు ఎస్సై రమేష్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎన్నికల కోడ్ అమల్లో ఉండడంతో అక్రమంగా డబ్బు తరలించడం పట్ల అనుమానం వచ్చి డబ్బును స్వాధీనం చేసుకున్నట్టు ఎస్సై రమేష్ తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తామని వెల్లడించారు.

## సెల్ టవర్ ఎక్కాడు...స్థానిక యువకులు దించారు

### - నాలుగు గంటలకు పైగా సెల్ టవర్ పై యువకుడి హంగామా



**నిర్మల్ ప్రతినిధి (మన వెలుగు) ఫిబ్రవరి 06 :** స్థానిక ఎస్సై.గణేష్ చాకచక్యంతో యువకుడిని కిందికి దింపేందుకు తీవ్ర ప్రయత్నం.యువకుడిని సెల్ టవర్ నుండి కిందికి తీసుకువచ్చేందుకు సాహసం చేసిన పల్లపు.తులసి రాం.మతిన్,అఖిల్ ,నిర్మల్ జిల్లా బాసర మండల కేంద్రంలోని బస్టాండ్ సమీపంలో గల సెల్ టవర్ ఎక్కి ఓ యువకుడు సుమారు నాలుగు గంటలకు పైగా హంగామా చేశాడు. స్థానికుల సమాచారం మేరకు పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని పోలీసులు యువకుడిని దించేందుకు తీవ్ర ప్రయత్నం చేసి చివరకు గ్రామ యువకులతో నరేష్ ను క్రిందికి దింపి స్థానిక పోలీస్ స్టేషన్ కు తీసుకెళ్లారు.మద్యం మత్తులో సెల్ టవర్ ఎక్కిన యువకుడిని పోలీసులు ఎంత సముదాయించిన ససే మేర అంటూ సెల్ టవర్ పైన హంగామా చేశాడు. గ్రామస్తులు ఎంత ప్రయత్నించినా పట్టించుకోకుండా టవర్ పైన కూర్చున్న యువకుడు నరేష్ ను పోలీసుల సహాయంతో గ్రామానికి చెందిన యువకులు సెల్ టవర్ నుండి కిందికి తీసుకువచ్చేందుకు పల్లపు.తులసి రాం.మతిన్,అఖిల్ తోపాటు ఎస్సై.గణేష్ తీవ్ర సాహసం చేశారు దీంతో యువకుడు కిందికి రావడంతో పోలీసులు ఊపిరి పిచ్చుకున్నా.ఎట్టకేలకు నరేష్ ను కాపాడిన యువకులతో పాటు స్థానిక పోలీసులను గ్రామస్తులు అభినందించారు.

## జగిత్యాల జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం



**జగిత్యాల ప్రతినిధి (మన వెలుగు) ఫిబ్రవరి 06 :** జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం గుళ్లకోట గ్రామంలో ఐకెపి వద్ద గురువారం ఘోరం రోడ్డు ప్రమాదం జరిగింది. టిప్పర్, బైక్ ఢీకొని ఒకరు మృతిచెందారు. ఈ ప్రమాదంలో తల, మొండెం రెండు వేరయ్యాయి. ప్రమాదంలో చనిపోయిన వ్యక్తి ఎండపల్లి గ్రామానికి చెందిన చీకటి వెంకటేష్ (45)గా స్థానికులు గుర్తించారు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని జగిత్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## వారితో సినిమా చేయడమే నా డ్రీమ్




గీతా ఆర్ట్స్ 2 లో బన్నీ వాసు నిర్మాతగా కొనసాగుతున్నారు. అల్లు అరవింద్ సమక్షంలో ఆయన గైడెన్స్ ప్రకారం లోనే బన్నీ వాసు సినిమాలు నిర్మిస్తుంటాడు. ప్రస్తుతం నాగ చైతన్యతో తండేల్ సినిమా చేసిన బన్నీ వాసు సినిమా మీద సూపర్ కాన్ ఫిడెంట్ గా ఉన్నాడు. చైతన్య సరసన సాయి పల్లవి హీరోయిన్ గా నటించింది. ఆల్రెడీ ఈ ఇద్దరిదీ సూపర్ హిట్ కాంబో సో అది కూడా తండేల్ కి కలిసి వచ్చింది.ఇక ఈ సినిమా ప్రమోషనల్ ఇంటర్వ్యూస్ లో బన్నీ వాసు తన డ్రీం హీరోల గురించి చెప్పాడు. పవన్ కళ్యాణ్, ప్రభాస్, రన్ బీర్ ఈ ముగ్గురితో సినిమా చేయాలి అన్నది తన డ్రీం అని చెప్పారు బన్నీ వాసు. ఐతే బన్నీ వాసు చెప్పాడు సరే వాళ్లు ఆయనతో సినిమా చేయాలిగా అంటున్నారు ఆడియన్స్.ఇక ఎన్నాళ్లు గీతా ఆర్ట్స్ లో ఉంటారు. బన్నీ వాసు సొంత కుంపటి పెట్టుకోరా అన్న ప్రశ్నకు సమాధానంగా అల్లు అరవింద్ గారి దగ్గరే ఉంటానని బయటకు వచ్చే ఛాన్స్ లేదని చెప్పుకొచ్చారు. ఐతే కొన్ని సినిమా కథలు తనకు బాగా నచ్చితే మాత్రం అల్లు అరవింద్ గారితో మాట్లడి ఎలాగోలా సెట్ చేస్తానని అన్నారు బన్నీ వాసు. చిన్నగా గీతా ఆర్ట్స్ 2 నుంచి కూడా భారీ సినిమాలు చేయాలని చూస్తున్నాడు బన్నీ వాసు. తండేల్ తో ఆ కేటగిరిలో తొలి అటెంప్ట్ చేశాడు బన్నీ వాసు.

## లైలాలో విశ్వక్ లేడీ వాయిస్ ఎవరిది..?





మాస్ కా దాస్ విశ్వక్ సేన్ లేటెస్ట్ మూవీ లైలా సినిమా ఫిబ్రవరి 14న రిలీజ్ అవుతుంది. షైన్ స్క్రీన్ బ్యానర్ లో సాహు గారపాటి ఈ సినిమా నిర్మించగా రాం నారాయణ ఈ మూవీని డైరెక్ట్ చేశారు. విశ్వక్ సేన్ సరసన ఆకాంక్ష సింగ్ హీరోయిన్ గా నటించగా సినిమాలో విశ్వక్ సేన్ కూడా లేడీ గెటప్ లో ఆడియన్స్ ని మెప్పించబోతున్నాడు.ఐతే ఈ సినిమాలో సోను మోడల్ గా ఒక రోల్.. లైలా పాత్రలో విశ్వక్ రెండు పాత్రలను బ్యాలెన్స్ చేసినట్టు తెలుస్తుంది. ఐతే ఈ సినిమాలో లైలా రోల్ కి విశ్వక్ సేన్ కి శ్రావణ భార్గవి వాయిస్ ఓవర్ ఇచ్చినట్టు తెలుస్తుంది. అంటే లైలా సినిమాలో విశ్వక్ సేన్ మాట్లాడే మాటలు అన్నీ శ్రావణ భార్గవి గొంతు నుంచి వచ్చినవే అని చెప్పాలి. లైలా సినిమాలో విశ్వక్ సేన్ లేడీ గెటప్ కోసం చాలా కష్టపడ్డాడు. గంటల కొద్దీ మేకప్ తో విశ్వక్ పడిన కష్టం లైలా మేకింగ్ వీడియోలో చూపించారు. సినిమా కోసం విశ్వక్ ఎంతో శ్రమపడ్డాడు. మరి అతని శ్రమకు తగిన ఫలితం ఉంటుందా లేదా అన్నది చూడాలి. విశ్వక్ సేన్ మాత్రం లైలా కచ్చితంగా ఆడియన్స్ కి మంచిట్రీట్ అందిస్తుందని అంటున్నాడు. విశ్వక్ కాన్ ఫిడెన్స్ చూస్తే సినిమా మాస్ కా దాస్ ఫ్యాన్స్ కి మంచి జోష్ ఇచ్చేలా ఉంది. మరి ఈ సినిమా ఎలా ఉంటుందో చూడాలి.

## గోపీచంద్ పవర్ కంబ్యాక్ కోసం అభిమానుల ఎదురుచూపులు



మాచో స్టార్ గోపీచంద్ తన కెరీరులో బలమైన కంబ్యాక్ కోసం అభిమానులు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఈ మధ్య కాలంలో గోపీచంద్‌కు సరైన కంటెంట్ లభించకపోవడంతో అనేక సినిమాలు నిరాశపరిచాయి. దర్శకుడు శ్రీను వైట్లతో చేసిన 'విశ్వ' కూడా ఆశించిన ఫలితాన్ని ఇవ్వలేదు. 'భీమా' కమర్షియల్‌గా ఓకే అనిపించినప్పటికీ హిట్ ముద్ర పడలేదు. అటువంటి సినిమాలు 'రామబాణం', 'పక్కా కమర్షియల్', 'ఆరడుగుల బులెట్', 'చాణక్య', 'పంతం' వంటివి కూడా ఫలితాన్ని చూపించకపోయాయి. గోపీచంద్ తన పనిలో పూర్తి కష్టపడుతున్నప్పటికీ సరైన కథలు, స్క్రిప్ట్లు దొరకడం లేదు. అయితే, తాజాగా గోపీచంద్ మరో రెండు డెంగి డైరెక్టర్ల ప్రాజెక్టులకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చాడని వార్తలు వస్తున్నాయి. ఒకవేళ ఈ ప్రాజెక్టులు పూజించబడితే, ఆయనకు సరైన కంటెంట్ లభించగలిగే అవకాశం ఉంది. మొదటి పేరు సంపత్ నంది. ఇంతకు ముందు ఆయనతో గోపీచంద్ చేసిన 'సీటీమార్' పెద్దగా ఆడలేదు. కానీ 'గౌతమ్ నందా' అనుకున్నంత విజయాన్ని సాధించలేకపోయింది. అయితే, సంపత్ మాస్ సినిమాలు, గోపీచంద్ కి సరిపోయే కథలతో ఉన్నాడని, అందుకే మూడవసారి ఈ కలయికలో పని చేయాలని నిర్ణయించుకున్నారని సమాచారం. ప్రస్తుతం సంపత్ నంది, హీరో శర్వానంద్ తో భారీ పాన్ ఇండియా చిత్రం చేస్తున్నాడు. అటువంటి సినిమా పూర్తయిన తర్వాత ఈ ప్రాజెక్టు మొదలవుతుందని అంచనా వేస్తున్నారు. రెండవ పేరు సంకల్ప్ రెడ్డి. ఆయన గతంలో 'ఘాజి' సినిమాతో మంచి పేరు సంపాదించుకున్నాడు. కానీ, 'అంతరిక్షం', 'ఐబీ 71' వంటి సినిమాలు అభిమానులను నిరాశ పరిచాయి. ఈసారి గోపీచంద్ కోసం సంకల్ప్ రెడ్డి పవర్ ఫుల్ బ్యాక్‌డ్రాప్‌లో పీరియాడిక్ కంటెంట్ సిద్ధం చేస్తున్నట్లు సమాచారం. ఇదే ఇప్పుడు మొదలు కావొచ్చని అంటున్నారు.

## కొత్త బిజినెస్ మొదలుపెట్టిన 'కంగనా'




లేడీ ఫైర్ బ్రాండ్‌గా పేరు తెచ్చుకున్న కంగనా రనౌత్ తాజాగా బిజినెస్ రంగంలోకి దిగింది. నటనలో తన ప్రత్యేకతను నిరూపించుకున్న ఈ స్టార్ హీరోయిన్, ఇప్పుడు బిజినెస్ రంగంలో రాణించేందుకు సిద్ధమైంది. ఎప్పుడూ కాంట్రవర్సీలతో వార్తల్లో నిలిచే కంగనా.. తన వ్యాపార ప్రాజెక్ట్ గురించి సోషల్ మీడియాలో ప్రకటించారు. ఇటీవల ఆమె నటించిన ఎమర్జెన్సీ సినిమా ఆశించిన విజయం సాధించలేకపోవడంతో.. ఇప్పుడు తన రూట్ ను మార్చుకుంది. ఇందిరా గాంధీ జీవితం ఆధారంగా తెరకెక్కిన ఈ చిత్రానికి ఆమె దర్శకత్వం వహించడం విశేషం. అయితే చిత్రం విడుదలకు ముందే అనేక వివాదాలు ఎదుర్కొనడంతో పాటు, విడుదలైన తర్వాత మిశ్రమ స్పందన రావడంతో కంగనా సినిమాలు వదిలేసి వ్యాపారంలో రాణించాలని ఫిక్స్ అయినట్లు తెలుస్తుంది. ఫిబ్రవరి 14న కంగనా తన కొత్త ఫుడ్ కేఫ్‌ను ప్రారభించబోతుంది. 'ది మౌంటైన్ స్టోరీ' పేరుతో హిమాలయాల్లో ఈ కేఫ్‌ను ఏర్పాటు చేసింది. హిమాచల్ ప్రదేశ్ సాంప్రదాయ వంటకాలను ఆధునిక అభిరుచులకు అనుగుణంగా అందించడమే దీని ముఖ్య ఉద్దేశ్యమని కంగనా తెలిపారు. ఈ కేఫ్ ఫోటోలను సోషల్ మీడియాలో షేర్ చేస్తూ, తన చిన్ననాటి కల నిజమైందని ఆమె పేర్కొన్నారు. "నా చిన్ననాటి కల ఇప్పుడు సాకారం అయింది. హిమాలయాల ఒడిలో చిన్న కేఫ్ ప్రారంభించాలన్న నా కల నెరవేరింది" అంటూ కంగనా భావోద్వేగంగా స్పందించారు. ఇప్పటి వరకు పలువురు సినీ తారలు ఫుడ్ బిజినెస్‌లో అదృష్టాన్ని పరీక్షించుకున్న సంగతి తెలిసిందే. ఇప్పుడు ఆ జాబితాలో కంగనా కూడా చేరారు. మరి కంగనా రనౌత్ నటన, రాజకీయాల తర్వాత వ్యాపార రంగంలోనూ తనదైన ముద్ర వేస్తారో లేదో చూడాలి.

## నటుడు వేణుపై కేసు నమోదు



టాలీవుడ్ నటుడు తొట్టెంపూడి వేణపై కేసు నమోదు అయింది. వేణు సహా మరో నలుగురిపై హైదరాబాద్ సిసిఎస్ పోలీసులు కేసు నమోదు చేశారు. వేణు ప్రతినిధిగా ఉన్న ప్రోగ్రెసివ్ కన్‌స్ట్రక్షన్ కంపెనీ, రిత్విక్ ప్రాజెక్ట్ కలిసి 2002లో ఉత్తరాఖండ్ జల విద్యుత్ ప్రాజెక్టుకు సంబంధించిన కాంట్రాక్ట్ దక్కించుకున్నారు. తర్వాత ప్రోగ్రెసివ్ కన్‌స్ట్రక్షన్ కంపెనీ మధ్యలోనే తప్పుకుంది. రిత్విక్ సంస్థతో చేసుకున్న ఒప్పందాన్ని వేణు, ప్రోగ్రెసివ్ సంస్థ నిర్వాహకులు రద్దు చేశారు. వీరిపై రిత్విక్ సంస్థ ఫిర్యాదు చేయగా తాజాగా నాంపల్లి రెండో అడిషనల్ చీఫ్ మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్ కేసు నమోదు చేయాలని ఆదేశాలు ఇచ్చింది. కోర్టు ఆదేశాల మేరకు తొట్టెంపూడి వేణుతో పాటు ప్రోగ్రె సివ్ కన్‌స్ట్రక్షన్స్ నిర్వాహకులు భాస్కరరావు హేమలత, శ్రీవాణి, ఎండి పాతూరి ప్రవీణ్ సంస్థ సభ్యులపై హైదరాబాద్ పోలీసులు కేసు నమోదు చేశారు. మాజీ ఎంపి కావూరి సాంబశివరావు కుటుంబ సభ్యులు నిర్వహిస్తున్న 'ప్రోగ్రెసివ్ కన్‌స్ట్రక్షన్' సంస్థలో వేణు ప్రతినిధిగా ఉన్నారు. అయి తే, కేసు నమోదు అంశంపై తొట్టెంపూడి వేణు కానీ, రిత్విక్ ప్రాజెక్ట్ కానీ ఎలాంటి స్పందన వ్యక్తం చేయలేదు.

## 'భక్త ప్రహ్లాద'కు 93 ఏళ్లు




తెలుగు చలన చిత్ర పరిశ్రమలో మొట్టమొదటి పూర్తి టాకీ చిత్రం 'భక్త ప్రహ్లాద' 1932, ఫిబ్రవరి 6వ తేదీన విడుదలైంది. హెచ్‌ఎం రెడ్డి ఈ చిత్రానికి దర్శకుడు, నిర్మాత కూడా. మొదటి హిందీ టాకీ చిత్రం నిర్మించిన స్టూడియోలోనే ఈ తెలుగు టాకీ చిత్రాన్ని నిర్మించారు. అప్పట్లో సురభి నాటక సమాజం వారు ఈ 'భక్త ప్రహ్లాద' నాటకాన్ని ఎక్కువగా ప్రదర్శించేవారు. ఆ నాటక సమాజం వాళ్లని అప్పట్లో బొంబాయికి పిలిపించి ఈ చిత్రానికి కావాల్సిన కథ, తీసే ప్రణాళికను చిత్ర యూనిట్ రూపొందించింది. ఈ సినిమా తీయటానికి అప్పట్లో రూ.18 వేలు వ్యయం చేశారు. ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఆధ్వర్యంలో గురువారంనాడు రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో తెలుగు సినిమా పుట్టిన రోజు వేడుకలను నిర్వహిస్తున్నామని ప్రధాన కార్యదర్శి జెవి మోహన్‌గౌడ్, అధ్యక్షులు ఎఎం రత్నం ఒక ప్రకటనలో తెలిపారు.

## వైవిధ్య ప్రేమకథా చిత్రం



హీరో కావాలన్న తన తనయుడు మారిశెట్టి అఖిల్ కలను నెరవేరుస్తూ అనకాపల్లి జిల్లాకు చెందిన ప్రముఖ రాజకీయవేత్త, మారిశెట్టి శ్రీకాంత్ ఓ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. భానుశ్రీ హీరోయిన్‌గా శ్రీధన్ దర్శకత్వంలో ఎ.కె.టెక్ మార్కెటింగ్ మూవీ క్రియేషన్స్ పతాకంపై తెరకెక్కుతున్న ఈ సినిమా చిత్రీకరణ మంగళవారం సాయంత్రం అనకాపల్లి జిల్లా, చోడవరం మండలంలోని నిర్మాత సొంత గ్రామమైన లక్ష్మీపురంలోని రామాలయంలో ప్రారంభమైంది. ఈ చిత్ర ముహూర్తపు సన్నివేశానికి నిర్మాత నట్టి కుమార్ క్లాప్ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 'అనకాపల్లి రాజకీయాలలో మంచి పేరున్న మారిశెట్టి శ్రీకాంత్ తన కుమారుడి ఆసక్తిని గమనించి, సినిమా నిర్మాణానికి పూనుకోవడం అభినందనీయం' అని అన్నారు. 'ఈ సినిమా చిత్రీకరణ అనకాపల్లి చుట్టు పక్కల ఐదు రోజులపాటు జరుగుతుంది. ఇందులో భాగంగా ఒక పాట, ఒక ఫైట్ చిత్రీకరణ జరుపుతాం. ఆ తర్వాత హైదరాబాద్, విశాఖపట్నం, అరకు తదితర ప్రదేశాలలో షూటింగ్ చేస్తాం. త్వరలోనే మరిన్ని వివరాలను తెలియజేస్తాం' అని నిర్మాత మారిశెట్టి శ్రీకాంత్ చెప్పారు. హీరో మారిశెట్టి అఖిల్ మాట్లాడుతూ, 'మొదట్నుంచి నాకు సినిమా రంగమంటే ఎనలేని మక్కువ. హీరో కావాలన్న నా అభిరుచికి మా నాన్న మద్దతు పలికారు. దాంతో నా నటనకు మెరుగులు దిద్దుకునేందుకు అన్నపూర్ణ ఫిలిం యాక్టింగ్ స్కూల్‌లో నటనలో శిక్షణ పొందాను. తప్పకుండా ఈ తొలి చిత్రం నా కెరీర్‌ను మలుపు తిప్పుతుందని భావిస్తున్నాను. మంచి కథతో రూపొందుతున్న ఈచిత్రంలో నాపాత్ర చాలా వైవిధ్యంగా ఉంటుంది' అని అన్నారు. దర్శకుడు శ్రీధన్ మాట్లాడుతూ, 'ఇదొక భిన్న ప్రేమకథా చిత్రం. హర్రర్, కామెడీ అంశాలతో దీన్ని తెరకెక్కించబోతున్నాం. కథానుగుణంగా ఈచిత్రాన్ని మా నిర్మాత ఎక్కడా రాజీపడకుండా నిర్మిస్తున్నారు. ఓ మంచి సినిమాతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాం' అని తెలిపారు.

## బాలయ్య గోపీచంద్ మళ్లీ రెడీ..!



బాలకృష్ణ తను తీసిన డైరెక్టర్స్‌తోనే మళ్లీ మళ్లీ సినిమాలు చేయాలని చూస్తున్నాడు. బాబీ తో డాకు మహారాజ్ సక్సెస్ అందించింది కాబట్టి అతనితో కూడా బాలయ్య మరో సినిమాకు రెడీ. నందమూరి బాలకృష్ణ ఇప్పుడు సూపర్ జోష్ లో ఉన్నాడు. ఆయన తీస్తున్న సినిమాలు ఫ్యాన్స్ కి బాగా నచ్చేస్తున్నాయి. అందుకే హిట్ల మీద హిట్లు కొడుతున్నాడు. రీసెంట్ గా డాకు మహారాజ్ తో బాలయ్య బాబు మరో సూపర్ హిట్ తన ఖాతాలో వేసుకున్నాడు. ఇక ఈ సినిమా తర్వాత బోయపాటి శ్రీనుతో అఖండ 2 సినిమా చేస్తున్నాడు బాలకృష్ణ. అఖండ సీక్వెల్ గా అఖండ 2 నెక్స్ట్ లెవెల్ లో ఉండబోతుందని తెలుస్తుంది. ఈ సినిమా తో పాటు లేటెస్ట్ గా గోపీచంద్ మలినేని సినిమా కూడా దాదాపుగా కన్ ఫర్మ్ అంటున్నారు. బాలయ్య అఖండ 2 అలా రిలీజ్ అవ్వడం ఆలస్యం వెంటనే గోపీచన్ సినిమాకు లైన్ క్లియర్ చేస్తాడని తెలుస్తుంది. వీర సిం హా రెడ్డితో ఈ కాంబో హిట్ అందుకోగా ఈసారి ఆ సినిమాకు మించే కథతో గోపీచంద్ రాబోతున్నాడని తెలుస్తుంది. బాలకృష్ణ తను తీసిన డైరెక్టర్స్ తోనే మళ్లీ మళ్లీ సినిమాలు చేయాలని చూస్తున్నాడు. బాబీ తో డాకు మహారాజ్ సక్సెస్ అందించింది కాబట్టి అతనితో కూడా బాలయ్య మరో సినిమాకు రెడీ అంటున్నాడని టాక్. గోపీచంద్ సినిమా తర్వాత మళ్లీ బాబీతో బాలయ్య సినిమా ఉండబోతుంది. సో తనతో సినిమా చేసిన డైరెక్టర్స్ ని తన ఫ్యాన్స్ గా చేసుకుని అదరగొట్టేస్తున్నాడు బాలకృష్ణ. ఈమధ్యనే ఒక షోలో ఇక మీదట రాబోయే సినిమాలు నెక్స్ట్ లెవెల్లో ఉంటాయని బాలకృష్ణ చెప్పడం క్రేజీగా మారింది..

# రూపాయి పతనం.. నష్టాల్లో స్టాక్ మార్కెట్లు..

డాలరుతో పోల్చుకుంటే రూపాయి జీవన కాల కనిష్టానికి పడిపోవడం, చైనా, అమెరికా వాణిజ్య యుద్ధాలు స్టాక్ మార్కెట్ మదుపర్లను ఆందోళన పెడుతున్నాయి. మరోవైపు శుక్రవాంర ఆర్బీఐ ద్రవ్యపరపతి మీటింగ్ అంశాలు బయటకు రాబోతున్నాయి. ఈ నేపథ్యంలో మదుపర్లు అప్రమత్తత పాటిస్తున్నారు. డాలరుతో పోల్చుకుంటే రూపాయి జీవన కాల కనిష్టానికి పడిపోవడం, చైనా, అమెరికా వాణిజ్య యుద్ధాలు స్టాక్ మార్కెట్ మదుపర్లను ఆందోళన పెడుతున్నాయి. మరోవైపు శుక్రవాంర ఆర్బీఐ ద్రవ్యపరపతి మీటింగ్ అంశాలు బయటకు రాబోతున్నాయి. ఈ నేపథ్యంలో మదుపర్లు అప్రమత్తత పాటిస్తున్నారు. అంతర్జాతీయ మార్కెట్లలో బలమైన సంకేతాలు కనిపిస్తున్నప్పటికీ పై అంశాల కారణంగా దేశీయ సూచీలు నష్టాల్లోకి జారిపోయాయి. సెన్సెక్స్, నిఫ్టీ నష్టాల్లో ట్రేడ్ అవుతున్నాయి. బుధవారం ముగింపు (78, 271)తో పోల్చుకుంటే గురువారం ఉదయం 200 పాయింట్లకు పైగా లాభంతో మొదలైన సెన్సెక్స్ ఆ తర్వాత లాభనష్టాలతో దోబూచులాడుతోంది. ప్రస్తుతం ఉదయం 10:10 గంటల సమయంలో 151 పాయింట్ల నష్టంతో 78, 120 వద్ద కొనసాగుతోంది. మరో వైపు నిఫ్టీ కూడా సెన్సెక్స్ బాటలోనే కదులుతోంది. ప్రస్తుతం 55 పాయింట్ల నష్టంతో 23, 641 వద్ద




కొనసాగుతోంది. మరోవైపు రూపాయి రోజు రోజుకూ క్షీణిస్తోంది. నేటి ట్రేడింగ్‌లో రూపాయి మరో 12 పైసలు తగ్గి 87.55కు పడిపోయింది. సెన్సెక్స్‌లో అబాట్ ఇండియా, మెట్రోపోలిస్, సోనా బీఎల్‌డబ్ల్యూ, అల్కమ్ ల్యాబ్స్ షేర్లు లాభాల్లో ఉన్నాయి. పేజ్ ఇండస్ట్రీస్, మాక్రోటెక్ డెవలపర్స్, బీఎస్ఈ లిమిటెడ్, మ్యాక్స్ హెల్త్‌కేర్ షేర్లు నష్టాల్లో ఉన్నాయి. నిఫ్టీ మిడ్ క్యాప్ ఇండెక్స్ 92 పాయింట్ల నష్టంతో కొనసాగుతోంది. బ్యాంక్ నిఫ్టీ 31 పాయింట్ల నష్టంతో ఉంది.

# 2030 నాటికి 33 లక్షల ఉద్యోగాలు

మన దేశంలో ఏర్పాటవుతున్న గ్లోబల్ కేపబిలిటీ కేంద్రాలు (జీసీసీ)పెద్ద ఎత్తున ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నాయి. 2030 నాటికి ఈ కేంద్రాల ద్వారా 33 లక్షల ఉద్యోగాలు ఏర్పడనున్నాయి. వచ్చే ఆరేళ్లలో కొత్త నియామకాలు 10 లక్షల వరకు ఉంటాయని అంచనా. ఇందులో 4.25 లక్షల నుంచి 4.5 లక్షల కొత్త నియామకాలు ఈ సంవత్సరం ఉంటాయని టెక్నాలజీ అండ్ డిజిటల్ టాలెంట్ సొల్యూషన్స్ సంస్థ ఎన్ఎల్‌బీ సర్వీసెస్ విడుదల చేసిన 'ఇండియా జీసీసీ గ్రోత్ ఔట్‌లుక్, 2024' నివేదిక తెలిపింది. దేశంలోని ఆరు ప్రధాన నగరాల్లో 10 విభిన్న రంగాలకు చెందిన 207 జీసీసీల ప్రధాన అధికారులతో మాట్లాడి ఎన్ఎల్‌బీ సర్వీసెస్ ఈ నివేదిక రూపొందించింది. బెంగళూరు, ముంబై, పుణె, చెన్నై నగరాల్లోని జీసీసీలు పెద్ద ఎత్తున ఫ్రెషర్స్‌కు ఉద్యోగావకాశాలు కల్పిస్తాయని తెలిపింది. 2030 నాటికి 2,100 జీసీసీలు: ప్రస్తుతం మన దేశంలో దాదాపు 1,800 జీసీసీలున్నాయి. మరో ఐదేళ్లలో వీటి సంఖ్య 2,100కు, మార్కెట్ పరిమాణం 10,000 కోట్ల డాలర్లకు (సుమారు రూ.8.74 లక్షల కోట్లు) పెరిగే అవకాశం ఉందని ఆ నివేదిక తెలిపింది. కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న ప్రోత్సాహకాలు, పెద్ద ఎత్తున నిపుణుల లభ్యతతో



దాదాపు ప్రతి అంతర్జాతీయ కంపెనీ మన దేశంలో జీసీసీ ఏర్పాటు చేసేందుకు ఆసక్తి చూపిస్తోంది. దీంతో జీసీసీలకు సంబంధించిన టెక్నాలజీ, ఫైనాన్స్, తయారీ వంటి కీలక రంగాల్లో పని చేసేందుకు పెద్ద ఎత్తున నిపుణుల అవసరం ఏర్పడింది. గత ఏడాదితో పోలిస్తే ఈ కేంద్రాల్లో ఈ సంవత్సరం ఆర్థిక సేవల నిపుణుల నియామకాలు 79%బీ మార్కెటింగ్, డిజిటల్ అడ్వర్‌టైజింగ్ నిపుణుల నియామకాలు 73%బీ ఇంజినీరింగ్, తయారీ నిపుణుల నియామకాలు 69%, హెచ్‌ఆర్-టాలెంట్ మేనేజ్‌మెంట్ నిపుణుల నియామకాలు 68% పెరుగుతాయని ఎన్ఎల్‌బీ సర్వీసెస్ సీఈఓ సచిన్ అలుగ్ చెప్పారు.

# వడ్డీ రేట్లు తగ్గేనా....ఆర్‌బిఐ ఎంపిసి భేటీ ప్రారంభం

దేశంలో హెచ్చు వడ్డీ రేట్లతో గత రెండు, మూడేళ్లుగా రుణగ్రహీతలపై తీవ్ర భారం పడుతోంది. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బిఐ) ద్వైమాసిక ద్రవ్య పరపతి విధాన సమీక్షా బుధవారం ప్రారంభమైంది. ఆర్‌బిఐ నూతన గవర్నర్ సంజరు మల్హోత్రా ఆధ్వర్యంలో జరుగుతున్న తొలి మానిటరీ పాలసీ కమిటీ (ఎంపిసి)లో అధిక వడ్డీ రేట్ల నుంచి ఉపశమనం కోసం ఖాతాదారులు ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. వడ్డీ రేట్లు తగ్గుతాయనే పలు అంచనాలు ఎంత వరకు నిజం అవుతాయో వేచి చూడాలి. 2024 డిసెంబర్‌లో శక్తికాంత స్థానంలో మల్హోత్రా ఆర్‌బిఐ 26వ గవర్నర్‌గా బాధ్యతలు స్వీకరించారు. వచ్చే మూడేళ్ల పాటు ఆయన ఈ హోదాలో ఉండనున్నారు. మూడు రోజుల పాటు సాగనున్న ఎంపిసి భేటీ శుక్రవారంతో ముగియ నుంది. గడిచిన రెండేళ్లుగా ఒక్క సారి కూడా వడ్డీ రేట్లను మార్చకుండా 6.50 శాతం వద్దే కొనసాగిస్తు న్నారు. కరోనా కాలం 2020 మేలో ఆర్‌బిఐ చివరిసారిగా రెపో రేటును తగ్గించింది. ఆ తర్వాత దానిని 2023 ఫిబ్రవరి వరకు 250 బేసిస్ పాయింట్ల వరకు పెంచుతూ 6.5 శాతానికి చేర్చింది. కాగా.. ఇటీవల దేశంలో వినియోగం భారీగా పడిపోవడంతో కార్పొరేట్ల ఆదాయాలపై తీవ్ర ప్రభావం పడింది. దీంతో వినిమయ డిమాండ్‌ను పెంచడానికి బడ్జెట్‌లో ఆదాయపు పన్ను పరిమితిని రూ.12 లక్షలకు పెంచింది. ఈ క్రమంలోనే మందగమనంలో ఉన్న ఆర్థిక వ్యవస్థకు మద్దతును ఇవ్వడానికి ఈ దఫా వడ్డీ రేట్ల తగ్గింపు ఉండొచ్చని పరిశోధన సంస్థలు,



రేటింగ్ ఏజెన్సీలు, ఆర్థిక నిపుణులు అంచనా వేస్తున్నారు. రుణాలపై భారాన్ని తగ్గించడం ద్వారా వ్యవస్థలోకి నగదు ప్రవాహాన్ని పెంచే అవకాశాలు మెండుగా ఉన్నాయి. తద్వారనైనా రుణగ్రహీతలపై భారం తగ్గొచ్చు. మరోవైపు రిటైల్ ద్రవ్యోల్బణం 6 శాతం దిగువనే ఉండటంతో వడ్డీ రేట్ల తగ్గింపునకు ఆర్‌బిఐ మొగ్గు చూపొచ్చనే అభిప్రాయాలు వెలుపడుతున్నాయి. 2024 డిసెంబర్‌లో రిటైల్ ద్రవ్యోల్బణం సూచీ 5.22 శాతంగా నమోదయ్యింది. మరోవైపు సెప్టెంబర్‌తో ముగిసిన ద్వితీయ త్రైమాసికంలో భారత జిడిపి ఏకంగా 5.4 శాతానికి పతనమై.. రెండేళ్ల కనిష్టానికి దిగజారింది. ఇంతక్రితం జూన్ త్రైమాసికంలోనూ 6.7 శాతంగా చోటు చేసుకుంది. వృద్ధి మందగించిన నేపథ్యంలో ఈ దఫా వడ్డీ రేట్లతో 25 బేసిస్ పాయింట్లు తగ్గింపు ఉండొచ్చని బార్‌క్లేస్ ఇండియా చీఫ్ ఎకనామిస్ట్ ఆస్తా గుడ్వాని పేర్కొన్నారు.

# కర్నాటక హైకోర్టుకు విజయ్ మాల్యా



**న్యూఢిల్లీ :** భారత బ్యాంక్‌లకు వేల కోట్ల రూపాయలు ఎగవేసి 2016లో లండన్ పారిపోయిన కింగ్‌ఫిషర్ అధినేత విజయ్ మాల్యా తాజాగా కర్నాటక హైకోర్టును ఆశ్రయించారు. తాను బ్యాంకులకు చెల్లించిన రికవరీలకు సంబంధించి అకౌంట్ స్టేట్‌మెంట్లను అందించాలని పిటిషన్ దాఖలు చేశారు. తాను తీసుకున్న అప్పులకు మించి అనేక రెట్లు బ్యాంకులు తన నుంచి వసూలు చేశాయని కోర్టుకు తెలిపారు. అందుకు సంబంధించిన అకౌంట్ స్టేట్‌మెంట్లను అందించాలన్నారు. తనతో పాటు ప్రస్తుతం లిక్విడేషన్‌లో ఉన్న యుబిహెచ్‌ఎల్ తదితర సంస్థల నుంచి వసూలు చేసిన మొత్తాల వివరాలను కూడా కావాలని అడిగారు. దీనిపై న్యాయస్థానం విచారణకు తీసుకుంది. కింగ్‌ఫిషర్ ఎయిర్‌లైన్స్ దాదాపు రూ.6,200 కోట్ల అప్పులు తీసుకుందని మాల్యా తరపు న్యాయవాది కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. దీనికి సంబంధించి రూ.14,000 కోట్లను రికవరీ చేశారన్నారు. ఇదే విషయమై పార్లమెంట్‌లోనూ ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ ప్రకటన కూడా చేశారన్నారు. మాల్యాకు చెందిన రూ.14,131 కోట్ల విలువైన ఆస్తులను బ్యాంక్‌లు రికవరీ చేసినట్లు మంత్రి ప్రకటించిన విషయాన్ని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. మాల్యా తీసుకున్న రుణంలో దాదాపు రూ.10,200 కోట్లు చెల్లించినట్లు రికవరీ అధికారులు కూడా పేర్కొన్నారన్నారు. దీనిపై స్పందించాలని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బిఐ), పంజాబ్ నేషనల్ బ్యాంక్ (పిఎన్‌బి) సహా 10 బ్యాంక్‌లకు కోర్టు ఆదేశాలు జారీ చేస్తూ.. ఫిబ్రవరి 13 లోగా స్పందించాలని ఆదేశించింది.

# ఆధార్‌పై కేంద్రం కీలక నిర్ణయం....ప్రైవేట్ సంస్థలకు అనుమతి


ఆధార్‌ను అంత ముఖ్యమైన పత్రంగా పరిగణిస్తున్నప్పటికీ, కేంద్ర ప్రభుత్వం అందులో ఒక పెద్ద మార్పును ప్రకటించింది. భవిష్యత్తులో ప్రైవేట్ కంపెనీలు ప్రజల ఆధార్‌ను యాక్సెస్ చేయగలవు. ప్రైవేట్ కంపెనీలు ప్రజల ఆధార్ వివరాలను యాక్సెస్ చేయడానికి వీలుగా భారతీయ పౌరులకు ఆధార్ అత్యంత ముఖ్యమైన గుర్తింపు కార్డులలో ఒకటి. ఆధార్ కార్డులో కాలానుగుణంగా కొన్ని మార్పులు చేస్తోంది కేంద్రం. ఆ విషయంలో కేంద్ర ప్రభుత్వం ఆధార్ కార్డుకు సంబంధించి కొత్త నోటిఫికేషన్ జారీ చేసింది. అంటే ప్రైవేట్ కంపెనీలు ఆధార్ కార్డు వివరాలను ఉపయోగించుకోవడానికి అనుమతించింది. భారత విశిష్ట గుర్తింపు ప్రాధికార సంస్థ భారతదేశంలోని ప్రతి పౌరుడికి 12 అంకెల ఆధార్ కార్డును జారీ చేస్తుంది. 12 అంకెల సంఖ్యతో పాటు, ఆధార్ కార్డులో పేరు, వయస్సు, చిరునామా, మొబైల్ నంబర్, వేలిముద్రతో సహా కొన్ని ముఖ్యమైన వ్యక్తిగత సమాచారం కూడా ఉంటుంది. ఆధార్‌లో అంత ముఖ్యమైన వివరాలు ఉన్నందున, దానిని భారత పౌరులకు ముఖ్యమైన గుర్తింపు పత్రంగా పరిగణిస్తారు. ప్రభుత్వ మంత్రిత్వ శాఖ లేదా విభాగం కాకుండా ఏదైనా సంస్థ ఆధార్ ప్రామాణీకరణను ఉపయోగించాలనుకుంటే తప్పనిసరిగా అందుకు కారణాలను కేంద్రానికి గానీ, యూఐడీఏఐకి గానీ వివరించాలని కేంద్రం నోటిఫికేషన్‌లో పేర్కొంది. ఈ ప్రతిపాదన ఒక




నిర్దిష్ట ప్రయోజనం కోసం ప్రామాణీకరణ ఎందుకు అవసరమో, అది ప్రజలకు ఎలా ప్రయోజనం చేకూరుస్తుందో కూడా ప్రైవేట్ సంస్థలు వివరించాల్సి ఉంటుంది. దానిని సంబంధిత ప్రభుత్వ మంత్రిత్వ శాఖ లేదా విభాగానికి పంపాలి. ఏదైనా దుర్వినియోగానికి సంబంధించినవి ఉంటే అనుమతి ఉండదు. అయితే ఈ ప్రైవేట్ సంస్థలు ఆధార్ యాక్సెస్ చేసేందుకు పలు నిబంధనలు విధించింది కేంద్రం. సంస్థలు ఆధార్ యాక్సెస్ చేసేందుకు కారణాలు ఏమిటి? ఆధార్ వివరాలను పొందాలంటే అందుకు కారణాలు కేంద్ర ప్రభుత్వానికి గానీ, యూఐడీఏఐకి గానీ ప్రైవేట్ సంస్థలు వివరించాలి. అలాగే ఆ వివరాలన్ని కూడా ప్రజలకు సమ్మతమైనవిగా ఉండాలి. కేంద్రం విధించిన నిబంధనలకు సరిగ్గా ఉండాలి. అందులో ఏ ఒక్కటి కూడా వ్యతిరేకంగా ఉంటే కేంద్రం అనుమతి ఇవ్వదు. ఆధార్ కార్డులపై వేలిముద్రలు, ఐరిస్ వంటి సమాచారాన్ని ఉపయోగించి మోసానికి పాల్పడిన సంఘటనలు అనేకం జరుగుతున్నాయి.

# పసిడి డిమాండ్‌కు ధరల దెబ్బ

**ముంబయి :** ఈ ఏడాది బంగారానికి డిమాండ్ తగ్గొచ్చని వరల్డ్ గోల్డ్ కౌన్సిల్ (డబ్ల్యుజిసి) అంచనా వేసింది. ఇందుకు అధిక బంగారం ధరలే కారణమని డబ్ల్యుజిసి ఇండియా ప్రతినిధి సచిన్ జైన్ పేర్కొన్నారు. గతేడాది బంగారం వినియోగం తొమ్మిదేళ్ల గరిష్ట స్థాయికి చేరిందన్నారు. ఈ ఏడాది 700-800 మెట్రిక్ టన్నుల పసిడికి డిమాండ్ ఉండొచ్చన్నారు. గతేడాది ఇది 802.8 టన్నులుగా చోటు చేసుకుంది. 2015 తర్వాత ఇదే అత్యధిక అమ్మకాలన్నారు. రికార్డ్ స్థాయిలో పెరుగుతున్న బంగారం ధరలు మొదట ఆభరణాల వినియోగదారులను ప్రభావితం చేస్తాయన్నారు. వరుసగా పెరుగుతున్న ధరలు డిమాండ్‌ను దెబ్బతీయనున్నాయన్నారు. దేశీయంగా బుధవారం బులియన్ మార్కెట్‌లో 10 గ్రాముల పసిడి ధర రూ.84,399కి చేరింది. 2024లోని ధరతో పోల్చితే 21 శాతం పెరిగింది. అమెరికా టారీఫ్ యుద్ధ భయాలతో 2025లో ఇప్పటివరకు 10 శాతం



ఎగిశాయి. ఆభరణాలను కొనుగోలు చేసే కుటుంబాలకు ఒక నిర్ణీత బడ్జెట్ ఉంటుందని, బంగారం ధరల పెరుగుదలతో సమానంగా వారి బడ్జెట్ పెరగదని సచిన్ జైన్ తెలిపారు. దేశంలోని మొత్తం బంగారం డిమాండ్‌లో ఆభరణాల వాటా దాదాపు 70 శాతంగా కాగా.. మిగితా 30 శాతం పెట్టుబడి డిమాండ్‌గా ఉంది.

# గుమ్మడి ఆకులతో అద్భుతాలు..



గుమ్మడికాయ ఆకులలో ఫ్లేవనాయిడ్లు, ఫినాలిక్ సమ్మేళనాలు, బీటా కెరోటిన్ వంటి యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉన్నాయని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. దీంతో పాటు, కాల్షియం, మాంగనీస్, విటమిన్ బి6, భాస్వరం కూడా ఉన్నాయి. ఈ పోషకాలన్నీ శారీరక, మానసిక అభివృద్ధిలో ముఖ్యమైన పాత్ర పోషిస్తాయి. గుమ్మడికాయ ఆకులు తినడం వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలు ఏమిటో తెలుసుకుందాం.మీరు ఎప్పుడైనా గుమ్మడికాయ ఆకులను వంటలో ఉపయోగించారా..? అవును, గుమ్మడికాయ కూరలాగే, దాని ఆకులు కూడా చాలా రుచికరంగా, పోషకాలతో నిండి ఉంటాయి. ఇది ముఖ్యంగా మహిళల ఆరోగ్యానికి అనేక ప్రయోజనాలను అందిస్తుంది. గుమ్మడికాయ ఆకులలో ఫ్లేవనాయిడ్లు, ఫినాలిక్ సమ్మేళనాలు, బీటా కెరోటిన్ వంటి యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉన్నాయని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. దీంతో పాటు, కాల్షియం, మాంగనీస్, విటమిన్ బి6, భాస్వరం కూడా ఉన్నాయి. ఈ పోషకాలన్నీ శారీరక, మానసిక అభివృద్ధిలో ముఖ్యమైన పాత్ర పోషిస్తాయి. ఈ రోజుల్లో చాలా మంది మహిళలకు ప్రీమెన్స్ట్రువల్ సిండ్రోమ్ ఒక ప్రధాన సమస్యగా మారిపోయింది. ఈ సమస్యతో బాధపడుతున్న ఆడవాళ్ల మానసిక స్థితిలో మార్పులు, తలనొప్పి, నిరాశ, చిరాకు వంటి సమస్యలతో బాధపడుతూనే ఉంటారు.. దీని నుండి ఉపశమనం పొందడానికి మహిళలు మాంగనీస్ అధికంగా ఉండే ఆహారం తీసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. గుమ్మడికాయ ఆకులలో మాంగనీస్ పుష్కలంగా ఉంటుంది. ఈ సమస్యలో మహిళలకు ఉపశమనం లభిస్తుంది. మహిళల్లో మలబద్ధకంతో బాధపడుతున్నవారికి గుమ్మడికాయ ఆకులు మేలు చేస్తాయి. ఫైబర్ అధికంగా ఉండే గుమ్మడికాయ ఆకులను తీసుకోవడం వల్ల మలబద్ధకం నుండి ఉపశమనం లభిస్తుంది. గుమ్మడికాయ ఆకులలో కాల్షియం, భాస్వరం పుష్కలంగా ఉంటాయి. ఇది మీ ఎముకలను బలోపేతం చేయడంలో సహాయపడుతుంది. దంతాల అభివృద్ధిలో ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. వీటిని క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల కీళ్ల, ఎముకల నొప్పి నుండి ఉపశమనం లభిస్తుంది.

# ఖాళీ కడుపుతో గుడ్లు తింటున్నారా..?




గుడ్డులో అధిక నాణ్యత గల ప్రోటీన్ ఉండటంతో పాటు, విటమిన్ ఎ, డి, ఇ, బి12, రిబోఫ్లేవిన్, ఫోలేట్, ఐరన్, సెలీనియం వంటి పోషకాలు కూడా పుష్కలంగా ఉన్నాయి. గుడ్లు తినడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు లభిస్తాయి. కానీ ఈ గుడ్లను తప్పుడు మార్గంలో తీసుకుంటే, అవి ఆరోగ్యానికి ప్రయోజనం చేకూర్చే బదులు హాని కలిగించడం ప్రారంభిస్తాయి. అవును, కొంతమంది ఉదయం పనికి చేరుకోవాలనే తొందరలో అల్పాహారంగా ఖాళీ కడుపుతో గుడ్లు తింటారు. మనలో చాలా మంది గుడ్లు ఇష్టంగా తింటుంటారు. ఉదయం బ్రేక్‌ఫాస్ట్‌లో గుడ్లు తినేవారు కూడా ఉంటారు.. గుడ్డులో ప్రొటీన్లు పుష్కలంగా ఉండటంతో ఫిట్‌నెస్ ప్రియులు దీనిని ఎక్కువ తినడానికి ఇష్టపడుతున్నారు. కొంతమంది పచ్చి గుడ్డు కూడా తింటుంటారు. మరికొందరు ఆమ్లెట్ వేసుకుని తింటారు. కానీ, ఉడికించిన గుడ్లు ఆరోగ్యానికి ఎక్కువ మేలు చేస్తాయని నిపుణులు చెబుతున్నారు. అయితే, ఖాళీ కడుపుతో గుడ్లు తినడం సురక్షితమేనా అన్న విషయాన్ని మీరు ఎప్పుడైనా ఆలోచించారా..? మీరు కూడా అల్పాహారం కోసం ఖాళీ కడుపుతో గుడ్లు తింటున్నట్టయితే, ఈ విషయాలు తప్పక తెలుసుకోవాలంటున్నారు పోషకాహార, వైద్య ఆరోగ్య నిపుణులు. గుడ్డులో అధిక నాణ్యత గల ప్రోటీన్ ఉండటంతో పాటు, విటమిన్ ఎ, డి, ఇ, బి12, రిబోఫ్లేవిన్, ఫోలేట్, ఐరన్, సెలీనియం వంటి పోషకాలు కూడా పుష్కలంగా ఉన్నాయి. గుడ్లు తినడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు లభిస్తాయి. కానీ ఈ గుడ్లను తప్పుడు మార్గంలో తీసుకుంటే, అవి ఆరోగ్యానికి ప్రయోజనం చేకూర్చే బదులు హాని కలిగించడం ప్రారంభిస్తాయి. అవును, కొంతమంది ఉదయం పనికి చేరుకోవాలనే తొందరలో అల్పాహారంగా ఖాళీ కడుపుతో గుడ్లు తింటారు. కానీ, ఆరోగ్య ప్రయోజనాల దృష్ట్యా ఇలా చేయడం సరైనది కాదని ఆయుర్వేద నిపుణులు చెబుతున్నారు.

# కివి పండ్లను వీరు అస్సలు తినకూడదు



కివిలో యాంటీ ఇన్ఫ్లమేటరీ, యాంటీఆక్సిడెంట్లతో పాటు విటమిన్ బి6, విటమిన్ సి, ఫైబర్, కాల్షియం, పొటాషియం, కార్బోహైడ్రేట్లు, భాస్వరం, మెగ్నీషియం, రాగి, జింక్, నియాసిన్, రిబోఫ్లేవిన్, బీటా కెరోటిన్ వంటి పోషకాలు పుష్కలంగా నిండి ఉన్నాయి. ఇది మనల్ని అనేక వ్యాధుల నుండి దూరంగా ఉంచుతుంది. రుచికి పుల్లగా ఉండే కివి పండు ఆరోగ్యానికి అనేక విధాలుగా మేలు చేస్తుంది. అయినప్పటికీ, దానిని అవసరమైన దానికంటే ఎక్కువగా తీసుకుంటే అది ప్రయోజనానికి బదులుగా ఆరోగ్యానికి హాని కలిగిస్తుంది. ముఖ్యంగా కొన్ని అనారోగ్య సమస్యలతో బాధపడేవారు ఈ కివి పండ్లకు దూరంగా ఉంటేనే మంచిదని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. కిడ్నీ సమస్యలు ఉన్నవారు కివి పండ్లకు దూరంగా ఉండాలి. వాస్తవానికి కివిలో పొటాషియం ఉంటుంది. ఇది మూత్రపిండాల వ్యాధులతో బాధపడే వారిపై మరింత ఎఫెక్ట్ చూపుతుంది. అందుకే.. కిడ్నీ రోగులు ఆహారంలో పొటాషియం తక్కువ మొత్తంలో తీసుకోవాలని వైద్యులు సూచిస్తుంటారు. కివి పండ్లను అతిగా తినటం వల్ల కూడా కొన్ని రకాల సమస్యలు తప్పవంటున్నారు నిపుణులు. దీంతో చర్మంపై దద్దుర్లు, వాపు, దురద, ఉబ్బసం మొదలైన అనేక రకాల అలెర్జీ సమస్యలు వస్తాయి. కొందరిలో నోటి అలెర్జీ సిండ్రోమ్ వచ్చే ప్రమాదం ఉంది. దీంతో నోరు, పెదవులు, నాలుక ఉబ్బుతాయి. మూత్రపిండాల సమస్యలు ఉన్నవారు కివి పండ్లకు దూరంగా ఉండాలి. కివిలో పొటాషియం ఉంటుంది, ఇది మూత్రపిండాల వ్యాధికి హాని కలిగిస్తుంది. కిడ్నీ రోగులు తమ ఆహారంలో తక్కువ మొత్తంలో పొటాషియం తీసుకోవాలని సూచించారు. కివి ఎక్కువగా తినడం వల్ల కూడా తీవ్రమైన ప్యాంక్రియాటైటిస్ వస్తుంది. ఈ సమస్యలో క్లోమం వాపు రావచ్చు. అలాంటి వారు తీవ్రమైన కడుపు నొప్పితో ఇబ్బంది పడాల్సి వస్తుంది. కివిలో ఉండే అధిక ఫైబర్ విరేచనాలు, కడుపు నొప్పి, వికారం, వాంతులు వంటి సమస్యలను కలిగిస్తుంది. గర్భిణీ స్త్రీలు ఒక రోజులో రెండు లేదా మూడు కివిలకు మించి తినకూడదు. కివి ఎక్కువగా తీసుకోవడం వల్ల అసిడిటీ, చర్మంపై దద్దుర్లు, గొంతు నొప్పి వచ్చే అవకాశం ఉంది. అలాగే, గ్యాస్ట్రిటిస్, జీర్ణక్రియకు సంబంధించిన ఏదైనా సమస్య ఉంటే కివి తినకూడదు. కివిలో ఉండే యాసిడ్ ఈ సమస్యను మరింత తీవ్రతరం చేస్తుంది.

# విటమిన్ మాత్రలను ఎప్పుడు తీసుకోవాలి..?



చాలా మంది రోగులు, పోషకాల లోపం ఉన్నవారు డాక్టర్ చెప్పిన మోతాదులో విటమిన్లను తీసుకుంటున్నా తమకు ఎలాంటి మెరుగుదల కనిపించడం లేదని చెబుతుంటారు. దీనికి కారణం ఏమిటంటే.. ఏ విటమిన్‌ను ఏ సమయంలో తీసుకోవాలి..? నీటిలో కరిగే విటమిన్లు అంటే విటమిన్ దీ12, విటమిన్ జ వంటివి శరీరంలో నిల్వ ఉండవు. అవి త్వరగా విసర్జించబడతాయి. వీటిని శోషించడానికి చాలా నీరు అవసరం. వీటిని ఉదయం ఖాళీ కడుపుతో తీసుకోవడం ఉత్తమం. ఖాళీ కడుపుతో తీసుకోలేకపోతే.. బ్రేక్ ఫాస్ట్ తర్వాత ఒక గంటకు తీసుకోవచ్చు. అప్పటికి ఆహారం జీర్ణమై నీటితో పాటు విటమిన్లు కూడా సరిగా శోషించబడతాయి. ఉదాహరణకు విటమిన్ దీ12 కు సిఫార్సు చేయబడిన రోజువారీ మోతాదు 2.4 మైక్రోగ్రాములు. వైద్య పరిస్థితి లేదా ఆహార లోపాల కారణంగా ఈ మొత్తం మీకు అందకపోతే మీరు సప్లిమెంట్ తీసుకోవాల్సి ఉంటుంది. ఒక మాత్రలో 1500 మైక్రోగ్రాములు ఉండవచ్చు. ఇది అధిక శక్తి కలిగినది.. కానీ నీటిలో కరిగినందున శరీరంలో 4 శాతం వరకు మాత్రమే శోషించబడుతుంది. అందుకే మందులు తీసుకునే సమయం ముఖ్యం. ఎప్పుడూ నిండిన కడుపుతో తీసుకోకూడదు. ఇది శోషణ ప్రక్రియకు ఆటంకం కలిగిస్తుంది. కొవ్వులో కరిగే విటమిన్లు. అంటే విటమిన్లు ూా, ఐ, జు, ఖ వంటివి జీవ లభ్యత, శోషణను పెంచడానికి కొవ్వు కలిగిన ఆహారం తిన్న వెంటనే తీసుకోవాలి. నీటిలో, కొవ్వులో కరిగే విటమిన్లు కలిపి తీసుకోవచ్చా..? లేదు.. తీసుకోకూడదు. అందుకే మల్టీవిటమిన్ క్యాప్సూల్స్ తీసుకోవడం వల్ల సమస్యలు వస్తాయి. వీటిని భోజనం తర్వాత కొద్దిసేపటికి నీటితో తీసుకుంటే చాలా మంచి ఫలితాలు ఉంటాయి. మీరు మీ ఆహారంలో కాలేయం, గుడ్లు, చేపలు, పాల ఉత్పత్తులు వంటి జంతువుల నుండి లభించే ఆహార పదార్థాలు తీసుకుంటుంటే మీకు విటమిన్ ఎ సప్లిమెంట్లు అవసరం లేదు. అధిక విటమిన్ ఎ.. మీ ఎముకలు, జీర్ణవ్యవస్థ, చర్మ ఆరోగ్యాన్ని ప్రభావితం చేస్తుంది. విటమిన్ల శీఘ్ర శోషణకు వ్యాయామం బాగా సహాయపడుతుంది. ఇది మీ జీర్ణవ్యవస్థను బాగా పనిచేసేలా చేస్తుంది. అందువల్ల మీ శరీరం పోషకాలను మరింత ప్రభావవంతంగా గ్రహించగలుగుతుంది. వ్యాయామం తర్వాత మీ శరీరంలో ఎక్కువ ఆక్సిజన్, అధిక జీవక్రియ ఉంటుంది కాబట్టి విటమిన్ తీసుకోవడం మంచిది.

# ఈ విత్తనాలు మధుమేహానికి దివ్యౌషధం



జీలకర్రలో ఫైబర్ ఎక్కువగా ఉంటుంది. ఇది అజీర్ణం, గ్యాస్, ఎసిడిటీ వంటి సమస్యలు తొలగించడంలో సహాయపడుతుంది. మలబద్ధకం సమస్య నుంచి బయటపడడానికి జీలకర్ర బాగా పని చేస్తుంది. జీలకర్రను తీసుకోవడం వల్ల పేగు కండరాలు బలంగా మారతాయి. కొలెస్ట్రాల్ తగ్గించడానికి జీలకర్ర అద్భుతంగా పనిచేస్తుంది. జీలకర్రని తీసుకోవడం వ్ల ఒంట్లో ఉన్న కొలెస్ట్రాల్ కరిగి అధిక బరువు సమస్య నుంచి కూడా బయటపడడానికి అవుతుంది. బరువు తగ్గాలనుకుంటే జీలకర్రని తీసుకోవడం మంచిది. జీలకర్రను తీసుకోవడం వల్ల అధిక బరువు సమస్య నుంచి సులువుగా బయటపడొచ్చు. షుగర్ ఉన్నవారు జీలకర్రని తీసుకుంటే మంచిది. టైప్-2 డయాబెటిస్ కంట్రోల్ అవుతుంది. ఇన్సులిన్ స్థాయిలు నియంత్రిస్తాయి. రక్తంలో చక్కెర లెవెల్స్ అదుపులో ఉంచుకోవచ్చు. రోగనిరోధక శక్తిని పెంచడంలో జీలకర్ర నీరు కూడా చాలా ఉపయోగపడుతుంది. బరువు తగ్గాలనుకుంటే జీలకర్రని తీసుకోవడం మంచిది. ఒత్తిడిని తగ్గించుకోవడానికి జీలకర్ర బాగా పనిచేస్తుంది. జీలకర్రలో యాంటీ ఆక్సిడెంట్లు ఎక్కువగా ఉంటాయి. జీలకర్రను తీసుకుంటే ఆందోళన, డిప్రెషన్ వంటి సమస్యలు కూడా ఉండవు. జ్ఞాపకశక్తిని పెంచుకోవడానికి జీలకర్ర బాగా పనిచేస్తుంది. జీలకర్రని తీసుకుంటే మెదడు చురుకుగా పని చేయడమే కాకుండా మెదడు ఆరోగ్యం మెరుగుపడుతుంది. క్యాన్సర్ సమస్యని అడ్డుకోవడానికి జీలకర్ర బాగా పనిచేస్తుంది. లివర్ క్యాన్సర్, పెద్ద ప్రేగు క్యాన్సర్ వంటి వాటి నుంచి దూరంగా ఉంచుతుంది. మంచి నిద్రని పొందాలంటే జీలకర్రను తీసుకోవాలంటున్నారు నిపుణులు. ఇందులో ఉండే మెలటోనిన్ హాయిగా నిద్ర పట్టేటట్టు చూస్తుంది. దీంతో నిద్రలేమి సమస్య నుంచి సులువుగా బయటపడవచ్చు. జీలకర్రలో అనేక ఔషధ గుణాలు ఉన్నాయి. ప్రతిరోజూ ఖాళీ కడుపుతో జీలకర్ర నీరు తాగడం వల్ల అనేక వ్యాధుల నుండి మిమ్మల్ని రక్షించుకోవచ్చు. జీలకర్ర గింజల్లో ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. కాబట్టి ఇది మీ ఆరోగ్యానికి చాలా ప్రయోజనకరంగా ఉంటుంది. జీలకర్ర నీరు కడుపుకు చాలా మంచిది. నిజానికి, జీలకర్ర నీటిని ఆమ్లత్వం, ఉబ్బరం, అజీర్ణం, కడుపు నొప్పికి దివ్యౌషధంగా పరిగణిస్తారు. జీలకర్ర నీరు జీర్ణ ప్రక్రియను వేగవంతం చేస్తుంది. తద్వారా పేగు సమస్యలను కూడా తొలగిస్తుంది. గర్భధారణ సమయంలో జీర్ణక్రియ మెరుగుపడుతుంది. అయితే, గర్భిణీ స్త్రీలు వైద్యుడిని సంప్రదించిన తర్వాత దీనిని తీసుకోవడం మంచిది

# మామిడి బొప్పాయి తింటే....కండరాలు పెరుగుతాయా..?



మామిడి పండ్లు, బొప్పాయి వంటి పండ్లు కండరాల అభివృద్ధికి ప్రోటీన్‌కు ప్రత్యామ్నాయంగా ఉపయోగపడతాయా అనే సందేహం చాలా మందికి ఉంది. డిజిటల్ క్రియేటర్ టెడ్ కార్ మామిడి, బొప్పాయి కండరాల అభివృద్ధికి ఉపయోగపడతాయని చెప్పడం చాలా మందిని ఆశ్చర్యపరిచింది. దీని గురించి తెలుసుకోవడానికి నిపుణులను సంప్రదించగా కండరాల అభివృద్ధికి ప్రోటీన్ చాలా ముఖ్యమని తెలిపారు. మామిడి, బొప్పాయి ప్రోటీన్‌కు ప్రత్యామ్నాయం కాదని తెలిపారు. బొప్పాయిలో పపైన్ అనే ఎంజైమ్ ఉంటుంది. ఇది ప్రోటీన్‌ను జీర్ణం చేయడానికి సహాయపడుతుంది. దీని ద్వారా మీరు తీసుకునే ప్రోటీన్ మీ శరీరంలో సమర్థవంతంగా పనిచేస్తుంది. బొప్పాయిలో విటమిన్ ఎ, సి పుష్కలంగా ఉంటాయి. ఇంకా ఇందులో యాంటీ ఇన్ఫ్లమేటరీ గుణాలు కూడా ఉన్నాయి. ఇవి వ్యాయామం వల్ల కలిగే కండరాల నొప్పుల నుండి కోలుకోవడానికి సహాయపడతాయి. మామిడిలో కార్బోహైడ్రేట్లు ఎక్కువగా ఉంటాయి. ఇవి ప్రోటీన్ కానప్పటికీ వ్యాయామాలకు అవసరమైన శక్తిని అందిస్తాయి. ఇది కారుకు నింపే ఇంధనం లాగా పనిచేస్తుంది. మామిడిలో విటమిన్ ఎ, సి, యాంటీ ఆక్సిడెంట్లు కూడా ఉంటాయి. వారంలో మూడు లేదా నాలుగు సార్లు 150 నుండి 160 గ్రాముల వరకు మామిడిపండు తినవచ్చు. అదేవిధంగా 140 నుండి 150 గ్రాముల వరకు బొప్పాయి పండ్లను తినవచ్చు. మామిడి, బొప్పాయి ఆరోగ్యానికి మంచివే.. కానీ అవి ప్రోటీన్‌కు ప్రత్యామ్నాయం కావు. సరైన ప్రోటీన్ కలిగిన ఆహారాలతో కలిపి వీటిని తీసుకోవాలి. ముఖ్యంగా వీటిని ఎక్కువగా తీసుకుంటే రక్తంలో చక్కెర స్థాయి కూడా పెరుగుతుంది. కాబట్టి లిమిటెడ్ గా తీసుకోవడం ఆరోగ్యానికి మంచిది.

# కడుపులో గ్యాస్ సమస్య ఎందుకు ఏర్పడుతుంది..?



ప్రజల చెడు ఆహారపు అలవాట్లు వారిని అనారోగ్యానికి గురి చేస్తాయి. ముఖ్యంగా తినడానికి, తాగడానికి ఇష్టపడేవారు వారి జీర్ణక్రియపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి. బయటి ఆహారం ఎక్కువగా తినడం వల్ల కడుపు నొప్పి, గ్యాస్, అసిడిటీ వస్తుంది. రుతువులు మారుతున్న కొద్దీ, జీర్ణక్రియ బలహీనంగా ఉన్నవారి సమస్యలు కూడా పెరుగుతాయి. ప్రజలు రోజూ అనుసరించే తప్పుడు ఆహారపు అలవాట్లే జీర్ణక్రియ బలహీనపడటానికి కారణమని రాజీవ్ దీక్షిత్ వివరించారు. భారతదేశంలో ప్రముఖ సామాజిక కార్యకర్త, ఆయుర్వేద సలహాదారు రాజీవ్ దీక్షిత్ ఆరోగ్య సమస్యలపై సలహాలు, సూచనలు అందించేవారు. ఈ కడుపు సమస్యలను ఎప్పుడూ ఎదుర్కొనే వ్యక్తులు తమ ఆహారం కడుపులో సరిగ్గా జీర్ణం కావడం లేదని అర్థం చేసుకోవాలి. ఆహారం సరిగ్గా జీర్ణం కాకపోతే అది కుళ్ళిపోతుంది. ఇది బ్యాక్టీరియా ఏర్పడటానికి దారితీస్తుంది. అలాగే గ్యాస్ సమస్యలను కలిగిస్తుంది. దీని నుండి బయటపడాలంటే కొన్ని అలవాట్లు పాటించాలి. నీరు తాగడానికి సమయం: ఆహారం తిన్న వెంటనే ఎప్పుడూ నీరు తాగకండి. ఆహారం తిన్న 1 గంట తర్వాత మాత్రమే నీరు తాగాలి. ఇంత సమయం ఉండటం అవసరం. 2. ఆహారాన్ని ఎలా నమలాలి: మనం మన ఆహారాన్ని సరిగ్గా నమలాలి. మనం ఆ ఆహారాన్ని కొద్దిగా నమిలి మింగితే, అది త్వరగా జీర్ణం కాదు. అలాగే అజీర్ణ సమస్యకు కారణమవుతుంది. మీరు ప్రతి ముద్దను సరిగ్గా నమిలి తినాలి. ఆహారంతో పెరుగు లేదా మజ్జిగ: అయితే శీతాకాలంలో ఈ అలవాటు జలుబు లేదా దగ్గుకు కూడా కారణమవుతుంది. మీరు రోజు భోజనంతో పాటు 1 గ్లాసు పలుచని మజ్జిగ తాగాలి. ఇది ప్రోబయోటిక్ పానీయం. ఇది పేగు ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది.